తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 332 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం మార్చి 10, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ



- ☛ఛాంపియన్స్ ట్రోఫీ టీమిండియా కైవసం ఫైనల్లో కివీస్ చిత్తు
- ☛రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆదుకున్న శ్రేయస్, అక్షర్
- ☛దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన అభిమానుల సంబరాలు
- ☛టీమిండియాకు ప్రధాని మోడీ, సిఎం రేవంత్ అభినందనలు

ప్రతిష్ఠాత్మకమైన ఐసిసి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా సొతం చేసుకుంది. ఆదివారం దుబాయ్ వేదికగా న్యూజిలాండ్‌తో చివరి వరకు ఆసక్తికరంగా జరిగిన ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది. ఈ క్రమంలో గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది. 12 ఏళ్ల తర్వాత ఈ టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. తర్వాత లక్షఛేదనకు దిగిన టీమిండియా 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. దీంతో దేశవ్యాప్తంగా అభిమానులు సంబరాల్లో మునిగి పోయారు. రోడ్లపైకి వచ్చి టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తపరిచారు. భారత విజయంపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. టీమిండియాకు అభినందనలు తెలిపారు.

## బలహీన వర్గాల రిజర్వేషన్లను పురిటిలోనే గొంతు నొక్కే కుట్రలు

- ☛బీసీలంతా శక్తియుక్తులు ప్రదర్శించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది
- ☛తెలంగాణ సాధన, పునర్నిర్మాణంలో పద్మశాలీల పాత్ర మరువలేనిది
- ☛17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ పద్మశాలి సంఘం మహాసభల్లో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, 09(తెలుగు - వెలుగు):** బలహీన వర్గాల రిజర్వేషన్లకు సంబంధించి పురిటిలోనే గొంతు నొక్కాలని సాగుతున్న కుట్రలను బీసీలంతా శక్తియుక్తులు ప్రదర్శించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి దేశంలోనే మొట్ట మొదటగా తెలంగాణలో పునాది రాయి పడిందన్నారు. 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ పద్మశాలి సంఘం మహాసభల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశం మొత్తంమీద కులగణన జరగాలని, రిజర్వేషన్ల విషయంలో 50 శాతం గరిష్ట నిబంధనను సడలించాలన్న డిమాండ్ కు అనుగుణంగా మొట్ట మొదటగా తెలంగాణలో పునాదిరాయి పడిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా కులగణన చేపట్టాం. దానిపై కొందరు కావాలని తప్పుల తడక అని విమర్శిస్తున్నారే గానీ

వివరాలు 2లో

## వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!



**న్యూఢిల్లీ ,మార్చి 09(తెలుగు - వెలుగు):** భారత్ అధికంగా సుంకాలు వసూలు చేస్తోందన్న విషయాన్ని తాను బహిరంగంగా లేవనెత్తడం వల్లే ఆ దేశం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకోవడంపై భారత్ స్పందించింది. ట్రంప్ వ్యాఖ్యలను భారత అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. సుంకాల తగ్గింపు చర్యలు నిజమే అయినా ట్రంప్ ఒత్తిడి ఈ నిర్ణయం తీసుకోలేదని తెలిపాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పాయి.గతంలో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై భారత్ సుంకాలను తగ్గించిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు ఐరోపా సమాఖ్యతో, యూకేతో పలు

వివరాలు 2లో



## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

**హైదరాబాద్, 09(తెలుగు - వెలుగు):**తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి

వివరాలు 2లో

## 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం



**హైదరాబాద్, మార్చి 09(తెలుగు - వెలుగు):**రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో మంగళవారం(మార్చి 11) మధ్యాహ్నం ఒంటి గంటకు బిఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ఈ మేరకు ఆదివారం బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రధాన ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు హాజరుకానున్నారు. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సంబంధించి బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలకు కెసిఆర్ దిశా నిర్దేశం చేయ నున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్..



**హైదరాబాద్, మార్చి 09(తెలుగు - వెలుగు):**బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రేపు ఉదయం దాసోజు శ్రవణ్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించారు.రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఆయా స్థానాలకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. 10వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. నామినేషన్ల విత్‌డ్రాకు 13 వరకు అవకాశం ఉంది. 20న ఎన్నికలు జరగనుండగా అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు వస్తాయి. ఐదో స్థానం కోసం కాంగ్రెస్‌కు ఎంఐఎంతో పాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లను ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. మరో ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ స్థానానికి చాడ వెంకటరెడ్డిని ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఒకరి మృతదేహం లభ్యం.. !

**అచ్చంపేట, మార్చి 09(తెలుగు - వెలుగు):** దోమల పెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ఆచూకీ కోసం 16 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. అయితే టన్నెల్ లోపల చివరి భాగంలో టీబీఎం మిషన్ కింద ఒక కార్మికుడి మృతదేహం లభ్యమైందని రెస్క్యూ బృందాల ద్వారా తెలిసింది. ఒక చేయి బయట పడటంతో అట్టి మృతదేహం బయటకు తీయడానికి మట్టిని తవ్వుతున్నారు. ఈ రోజు సాయంత్రం వరకు మరో రెండు మృతదేహాలు బయటపడే అవకాశాలు కనిపిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 12 సంస్థలకు చెందిన రెస్క్యూ బృందాలు మూడు షిఫ్టులుగా టన్నెల్‌లోకి వెళ్లి సహాయక చర్యలు చేపడుతున్నారు. రాత్రి వెళ్లిన రెస్క్యూ బృందానికి ఒక కార్మికుడి మృతదేహం కనిపించడంతో వెలికి తీస్తున్నారు. మరో రెండు మృతదేహాలు అక్కడే ఉండొచ్చని తవ్వకాలు జరుపుతున్నారు. అయితే అధికారులు మృతదేహం లభ్యమైన విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇంకా బయటకు చెప్పడం లేదు. లోపలికి వెళ్లిన రెస్క్యూ బృందం ఒక మృతదేహాన్ని గుర్తించి ఉదయం బయటకు వచ్చినట్లు తెలిసింది. **అంబులెన్సుల ద్వారా నాగర్ కర్నూల్ ఆసుపత్రికి..** బయటకు తీసిన మృతదేహాలను అంబులెన్సుల

వివరాలు 2లో

## చేనేత రుణాల మాఫీ

### - చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, 09(తెలుగు - వెలుగు):**చేనేత కార్మికుల రుణాల మాఫీ చేస్తూ నేతన్నలకు ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు లక్ష రూపాయలలోపు రుణాలు కలిగి ఉన్న చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు(జీవోనెం.56) జారీచేసింది. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పునర్జీవం కోసం ప్రభుత్వం

వివరాలు 2లో

## వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయని, ఈ క్రమంలోనే అగ్రరాజ్యంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేతప్ప అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాల భయంతో కాదని అన్నారు.అయితే.. వ్యవసాయ ఉత్పత్తులు మినహా అన్ని వస్తువులపై సుంకాలను తగ్గించాలని అమెరికా భారత్‌ను కోరింది. వాస్తవానికి భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఏడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోంది.కాగా భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ పలుమార్లు చెప్పారు. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణిస్తూ.. భారత్ తన వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనా దేశాలపై తాము విధించే సుంకాలు అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు.

## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి సొంత రాష్ట్రాలకు పంపించేందుకు జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రాత్రి రెవెన్యూ అధికారులు నాగర్ కర్నూల్ నందు హాస్పిటల్ కి వెళ్లి అంబులెన్సులను, సిబ్బందిని అలర్ట్ చేశారు.ఆదివారం ఎప్పుడైనా మృతదేహాలు బయటకు వస్తాయని డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్సులు రెడీగా ఉండాలని అలర్ట్ చేశారు. టన్నెల్ లోపల భారీగా శిథిలాలు, మట్టి, బురద చేరడంతోపాటు మరో పక్క భారీగా నీళ్లు ఉబికి వస్తుండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. మృతదేహాలను వెలిగితీసేందుకు అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నారు.తవ్వుతున్న క్రమంలో దుర్వాసన వస్తుందని చెబుతున్నారు. కేరళకు చెందిన రెండు క్యాడవర్ డాగ్స్ లతో స్క్వాడ్ బృందం టన్నెల్లోకి మరోసారి లోపలికి వెళ్లారు. లోపల క్యాడవర్ డాగ్స్, జీపీఆర్ డేటా ఆధారంగా గుర్తించిన స్థలాల్లో తవ్వకాలు జరుపగా ఒక మృతదేహం లభ్యం కావడంతో మిగిలిన మృతదేహాలను కూడా గుర్తించడానికి మరోసారి క్యాడవర్ డాగ్స్ బృందం లోపలికి వెళ్లారు. ఒక మృతదేహం బయట పడటంతో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశారు.

## చేనేత రుణాల మాఫీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు చేపట్టిందని, అందులో భాగంగా తొలిదశలో నేతన్నలకు ఉన్న లక్ష లోపు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చిన్నచూపుకు గురైన చేనేత రంగాన్ని ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టేందుకు అనేకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని,దీంతో వారి జీవనోపాధి మెరుగుపడడమే కాకుండా చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం దోహదం చేస్తుందన్నారు. చేనేత రంగంలో వస్తున్న సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకునేవిధంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటుచేసుకోవడంతో పాటు వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో యార్న్ డిపో స్థాపించి వాటికి రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ చేనేత అభయహస్త పథకం అమలుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్న చేయూత పథకం ద్వారా రూ,290.09 కోట్లతో 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చామని, టెస్కో సంస్థకు రూ.494.48 కోట్లు విడుదల చేసి చేనేత సహకార సంఘాలు, ఎస్ఎస్ఐ, మాక్స్ సంస్థలకు పెండింగ్ చెల్లింపులు చేశామని మంత్రి వివరించారు.

## నేడు గ్రూప్- 1 అభ్యర్థుల ప్రొవిజనల్ మార్కుల వివరాలు వెల్లడి

**హైదరాబాద్, మార్చి 09(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల్లో అభ్యర్థులు పొందిన అభ్యర్థులు సాధించిన ప్రొవిజినల్ మార్కుల వివరాలను టిజిపిఎస్‌సి సోమవారం ప్రకటించనున్నది. గ్రూప్ -1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టిజిపిఎస్‌సి తుది పరిశీలన కొనసాగిస్తోంది. ముందుగా గ్రూప్ 1 ప్రధాన పరీక్షలలో అభ్యర్థుల మార్కులను వెల్లడించి, ఆ తరువాత అభ్యంతరాలున్న వారి నుంచి రీ కౌంటింగ్‌కు దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఆ ప్రక్రియ ముగిసిన తర్వాత 1:2 నిష్పత్తిలో జాబితాను కమిషన్ వెల్లడించనుంది. కాగా, అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్- 1 ప్రధాన పరీక్షలకు 21,093 మంది అభ్యర్థులు హాజరుకాగా,ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. 2011 సంవత్సరం తర్వాత జరుగనున్న గ్రూప్ -1 ఫలితాలు విడుదల కానున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2022లోనే 503 పోస్టులతో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేయగా, పరీక్షల నిర్వహణలో అక్రమాలు, పేపర్ లీకేజీల కారణంగా గ్రూప్- 1 ప్రిలిమ్స్ రెండుసార్లు రద్ధయింది. గత ఏడాది జూన్ 9న ప్రిలిమ్స్, అక్టోబర్ 21 నుంచి ప్రధాన పరీక్షలు జరుగగా, సోమవారం అభ్యర్థులు పొందిన ప్రొవిజినల్ మార్కుల జాబితాను టిజిపిఎస్‌సి ప్రకటించనున్నది.

## బలహీన వర్గాల రిజర్వేషన్లను పురిటిలోనే గొంతు నొక్కే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

తప్పులెక్కడ ఉన్నాయో చెప్పడం లేదు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు వస్తే పరిపాలన బీసీల చేతుల్లోకి వెళుతుందని, వారి హక్కులను కాలరాయాలని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి మీ అభ్యున్నతి కోసం పాటుపడుతా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ పరంగా పిల్లల భవిష్యత్తు, వృత్తుల కోసం, వృత్తుల్లో నైపుణ్యం పెంచుకోవడం వంటి ఉజ్వల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం అండగా నిలబడుతుంది. మీ హక్కులలో గట్టిగా సమిష్టిగా నిలబడండి. స్వర్గీయ కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం సర్వస్వం త్యాగం చేశారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి సాధించుకోవడమే కాకుండా దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టుకున్నాం. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలన్న విజ్ఞప్తిని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. తెలంగాణ సాధనలో తెలంగాణ పునర్నిర్మాణంలో పద్మశాలీల పాత్ర మరువలేనిది. ఈరోజు అనేక మందికి రాజకీయ నిలువనీడనిచ్చింది పద్మశాలీలే, రైతన్నలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో నేతన్నలకు కూడా ఈ ప్రభుత్వం అంతే ప్రాధాన్యతనిస్తుంది. రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులకు ఏటా రెండు నాణ్యమైన చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. అందుకు అవసరమైన రూ.1 కోటి 30 లక్షల చీరలను తయారు చేసే బాధ్యత పద్మశాలీలకు అప్పగించాలని నిర్ణయించాం అన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన బతుకమ్మ చీరల బకాయిలు, కరెంటు బకాయిలు, బీమా డబ్బులను ఈ ప్రభుత్వం చెల్లించిందన్నారు. సోలాపూర్‌లో మన పద్మశాలీ సోదరులే అక్కడ స్థిరపడ్డారు. అక్కడ మార్కండేయ భవన నిర్మాణం కోసం రూ.1 కోటి మంజూరు చేస్తున్నాం అన్నారు. సోలాపూర్, బీవాండి, వర్లి వంటి అనేక ప్రాంతాల్లో మన సిరిసిల్ల సోదరులు స్థిరపడ్డారని పేర్కొంటూ ముఖ్యమంత్రి బీసీలు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సమిష్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ తో పాటు పద్మశాలీ నేతలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బిఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్నా సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ : టీడీపీ లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి గ్రీష్మ(ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

## భారత్‌కు యుద్ధం ముప్పు



**న్యూఢిల్లీ ,మార్చి 09(తెలుగు - వెలుగు):** రెండు పొరుగు దేశాల నుంచి ఏక కాలంలో భారత్‌కు యుద్ధం ముప్పు పొంచి ఉందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు ద్వివేది సమాధానం ఇచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్తాన్ కుమ్మక్కు అవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్ మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని ఆర్మీ చీఫ్ అన్నారు.ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండడమేనని ఆయన అన్నారు. చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి ఇప్పుడు ఉన్న పరిస్థితి ఇది అని ఆయన చెప్పారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబంధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని ఆయన స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని ఆయన అన్నారు. అయితే, భారత్, బంగ్లాదేశ్ మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ద్వివేది తెలిపారు.

## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక..



**హైదరాబాద్, మార్చి 09(తెలుగు - వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఆదివారం రాత్రి మంత్రి తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ “ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలి. ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. నిర్మాణం పూర్తి అయిన 2 బిహెచ్కే ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డు కు భూసేకరణ ను వేగవతం చేయాలని” మంత్రి పొంగులేటి ఆదేశించారు.

## ఐసీసీ వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 విజేత ఇండియన్ క్రికెట్ టీంకి అభినందనలు: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 09(తెలుగు - వెలుగు):** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో కప్ సాధించిన టీమ్ ఇండియా కు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. దుబాయ్ లో జరిగిన ఫైనల్ భారత్ విజయం సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఆద్యంతం జట్టు సమిష్టిగా పోరాడుతూ విజయం సాధించిందని కొనియాడారు. కెప్టెన్ రోహిత్ శర్మ బృందానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. దుబాయ్ లో న్యూజిలాండ్ తో ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఐసీసీ ఛాంపియన్స్ ఫైనల్ మ్యాచ్ లో టీమ్ ఇండియా ఘన విజయం సాధించటం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

## అడ్‌హాక్ జడ్జీల నియామకానికి సిఫార్సులకు కేంద్రం నిరీక్షణ



**న్యూఢిల్లీ ,మార్చి 09(తెలుగు - వెలుగు):** పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుదల దృష్టా హైకోర్టుల్లో అడ్‌హాక్ న్యాయమూర్తుల నియామకానికి సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చి నెలపైనే కాగా కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టుల నుంచి ఇంకా ప్రతిపాదనలు అందలేదు. 18 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండడాన్ని సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకుని తమ మంజూరు సంఖ్యలో పది శాతానికి మించకుండా అడ్‌హాక్ న్యాయమూర్తులను నియమించుకోవడానికి హైకోర్టులకు సుప్రీం కోర్టు జనవరి 30న అనుమతి ఇచ్చింది. కేసుల పెండింగ్‌ను తట్టుకోవడానికి హైకోర్టుల్లో అడ్‌హాక్ జడ్జీలుగా విశ్రాంత న్యాయమూర్తుల నియామకానికి రాజ్యాంగంలోని 224ఎ అధికరణం అనుమతిస్తోంది.అడ్‌హాక్ జడ్జీల నియామకం నిమిత్తం ఆయా హైకోర్టు (హెచ్‌సి) కొలీజియాల నుంచి ఎటువంటి సిఫార్సూ కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖకు అందలేదని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. నిర్దేశిత ప్రక్రియ ప్రకారం, హెచ్‌సి జడ్జీలుగా నియామకానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టు కొలీజియాలు సిఫార్సులను న్యాయ మంత్రిత్వశాఖలోని జస్టిస్ విభాగానికి పంపుతాయి. ఆ సిఫార్సులను సుప్రీం కోర్టు కొలీజియానికి పంపే ముందు అభ్యర్థులకు సంబంధించిన ఇతర వివరాలను ఆ విభాగం చేరుస్తుంది. ఆ తరువాత ఎస్‌సి కొలీజియం తుది నిర్ణయం తీసుకుని, ఎంపిక చేసిన వ్యక్తులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. కొత్తగా నియుక్తుడైన జడ్జీ ‘నియామక పత్రం’పై రాష్ట్రపతి సంతకం చేస్తారు. అడ్‌హాక్ జడ్జీల నియామకం ప్రక్రియ దాదాపు ఒకే విధంగా ఉంటుంది. కాకపోతే నియామక పత్రంపై రాష్ట్రపతి సంతకం చేయరు. కానీ, అడ్‌హాక్ జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదాన్ని కోరతారు.

## నేను మోదీ రాజకీయవారసుడిని కాను: యోగి ఆదిత్యనాథ్

**న్యూఢిల్లీ ,మార్చి 09(తెలుగు - వెలుగు):** తాను ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ వారసుడి గా కన్నా.. ప్రజాసేవకే అంకితం అవుతానని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. తాను ఎవరికీ వారసుడిని కానని ఆయన అన్నారు. ఢిల్లీ కి ఉన్నతపదవికి వెళ్లే కన్నా.. గోరఖ్ పూర్ కు వెళ్లేందుకే తాను ఇష్టపడతానని యోగి వివరించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే ఇష్టపడతానని, ప్రజలకు సేవచేయడమే తన కర్తవ్యంగా భావిస్తానని యోగి అన్నారు..ఇండియా టుడే నిర్వహించిన కాంక్లేవ్ లో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.బీజేపీలో మీ రాజకీయ భవిష్యత్ ఏమిటన్న ప్రశ్నకు.. నేను ఎవరికీ వారసుడిని కాను. నేను యోగిని. భరతమాత సేవకుడిని. ఉత్తరప్రదేశ్ ప్రజలకు సేవ చేసే బాధ్యతలు నాకు అప్పగించారు.శక్తి వంచన లేకుండా నేను నా విధులను నిర్వహిస్తున్నానని యోగి స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తనకు పార్టీ అవకాశం ఇస్తే.. తాను ఢిల్లీ కన్నా..గోరఖ్ పూర్ మఠానికి వెళ్లిపోతానని ఆదిత్యనాథ్ అన్నారు. గోరఖ్ పూర్ కు తిరిగి వెళ్లిపోయేందుకే తాను ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని.. అదే మరో సారి స్పష్టం చేస్తున్నానని యోగి వివరించారు. మహా కుంభమేళాలో జనవరి 29న జరిగిన తొక్కిసలాటలో 30 మంది మరణించారని, తెలిపారు. తమ ప్రభుత్వం మరణాల సంఖ్యను దాచి పెడుతోందని వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు.2027లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని యోగీ ధీమా వ్యక్తం చేశారు. ఆ ఎన్నికలు 80-20 కాగలవని అన్నారు. .అంటే బీజేపీ 80 శాతం సీట్లు మిగతావారు 20 శాతం పొందగలరని పరోక్షంగా చెప్పారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 10 మార్చి 2025




## రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి మండలం రామవరంలో 21.35 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి,రూ.27 లక్షల వ్యయంతో వినాయక గుడి వద్ద నుండి గుడ్డి కాలువ గట్టు వరకు నిర్మించే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.దీనికి ముందు 13,14,15 తేదీల్లో నిర్వహించే గ్రామ దేవత సోమాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ వాల్ పోస్టర్ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసిలు పడాల వెంకట రామారెడ్డి, కర్రి శేషారత్నం, సర్పంచులు గిరడా గంగాభవాని, గొల్లు హేమ తులసి,తేనెల శ్రీను, పలువురు ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా వంద మందికి తోఫా






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట సొసైటీ-1 అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా వందమంది ముస్లిం సోదరులకు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం (%ex chairman CH% నరసింహ గౌడ్ దంపతులు) గత నాలుగు సంవత్సరాలుగా రంజాన్ తోఫా అందజేయడం జరుగుతుంది. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం ముస్లింలకు పవిత్ర మాసమైన టువంటి రంజాన్ మాసంలో రంజాన్ తోఫాలో ఈ సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బియ్యం 25 కేజీలు, గోధుమపిండి 5 కిలోలు, చక్కెర 5 కిలోలు, మంచి నూనె ఐదు కిలోలు, శనగపప్పు రెండు కిలోలు, కందిపప్పు రెండు కిలోలు. ముస్లింల కురంజాన్ కిట్టుఇవ్వడంలో తనకు చాలా తృప్తిని ఇస్తుందన్నారు.

## పుస్తకాన్ని అందించిన అనిమిశెట్టి జయప్రకాష్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు పెద్దలు వీరశైవ ధర్మభూషణ అవార్డు గ్రహీత శివశ్రీ లాల్కోట్ వీరప్ప ఈరోజు సదాశివపేట వచ్చిన సందర్భంగా వారిని సదాశివపేట్ కార్య నిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాష్ కలిశారు, రచించినటువంటి ' వీర వీరాగిణి అక్కమహాదేవి జీవన యానం ' అనే పుస్తకాన్ని అందించడం జరిగినది, వారు అనేక పుస్తకాలు రచించారు మహా మానవతావాది బసవేశ్వరుడు, ధర్మ ధ్వజము, జంగమవాడి మఠము,వీరశైవ ధర్మము మూల అంశాలు ఇలాంటి చాలా పుస్తకాలు వారు రచించారు వారిని కలవడం చాలా ఆనందంగా వుంది



## ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు రామకృష్ణ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారి ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ అవార్డు 2025 ను సంగారెడ్డి జిల్లా,సదాశివపేట మండలంలోని నిజాంపూర్(కె)ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్.పోట్రు.రామకృష్ణ అందుకున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రామకృష్ణ ఈ పురస్కారాన్ని తెలంగాణ మహిళా కోపరేటివ్ చైర్ పర్సన్ బండారు శోభారాణి ,దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు.విద్యా,సామాజిక రంగాల్లో మరియు మహిళా సాధికారిత అంశములో విశేష కృషికి గాను ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఫౌండర్ అండ్ చైర్మన్ భానుచందర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉమెన్ కోఆపరేటివ్ చైర్ పర్సన్ బండారు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల, వల్లూరి ఫౌండేషన్ శ్రీనివాసరాజు,న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ మొదలగు వారు పాల్గొన్నారు.పురస్కార గ్రహీత రామకృష్ణను మండల విద్యాధికారి శంకర్, నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ, మండల నోడల్ అధికారి సుధాకర్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, బంధుమిత్రులు,స్నేహితులు అభినందించారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల1991.92. బ్యాచ్.పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● చదువులు నేర్పిన గురువులకు సన్మానం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని ఎంజి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు ఉన్నత పాఠశాల 1991.92 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి చదువులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువా పూలదండలతో సన్మానించారు.వారిఆశీస్సులను పొందినారు. ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు శ్రీశైలం సార్. ప్రభాకర్ సార్. అశోక్ సార్. పండరి సార్. రుక్మ రెడ్డి సార్. శ్రీనివాస్ రెడ్డి సార్. రవీంద్రనాథ్ సార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ. 30 సంవత్సరాల క్రితం చదువు నేర్పిన గురువులను ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా గురువలను సన్మానించడం సంతోషకరమన్నారు. కరమన్నారు ఇదే మాకిచ్చే గురుదక్షిణ అని విద్యార్థులందరినీ ఆశీర్వదించారు. మీరు మీ కుటుంబ సభ్యులు ఆయువు ఆరోగ్యలతో ఉండి దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో100 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో "సత్తి" దంపతులు



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం కుతుకులూరు గల కోటేశ్వర స్వామి కాలనీలోని ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి, అనపర్తి వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు పడాల దుర్గా రెడ్డి (ఆర్ కె), పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## బీసీ నినాదం పెద్ద ఎత్తున ముందుకు సాగుతోంది

**భూపాలపల్లి మార్చ్ 9 (తెలుగు - వెలుగు):** భూపాలపల్లి టౌన్ తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది.బీసీల ఐక్యత, గడపగడపకు బీసీ నినాదం అనే నినాదాలతో ప్రజలను చైతన్యం చేసేందుకు ఈరోజు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఇటీవల జరిగిన టీచర్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలు తక్కువ సమయంలో మంచి ఓటింగ్ సాధించారు. బీసీ నినాదం పెద్ద ఎత్తున ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా భూపాలపల్లి బొమ్మ సెంటర్‌లో బాణసంచా కాల్చి తీన్మార్ టీం సంబరాలు చేసుకుంది. ప్రతి గడపగడపకు బీసీ నినాదం తీసుకెళ్తామని రవి పటేల్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి జనరల్ స్థానంలో బీసీలు పెద్ద ఎత్తున పోటీ చేస్తారని, జిల్లావ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు, బీసీ నాయకులను కలుపుకొని రాజ్యాధికారమే ధ్యేయంగా ప్రతి తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు పనిచేస్తారని రవి పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం నుంచి పలు మండలాల అధ్యక్షులు, జిల్లా కమిటీ నాయకులు, టీం సభ్యులు పాల్గొన్నారు.




## శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి వేడుకల్లో పాల్గొన్న"పువ్వాళ్ళ"

● పండితాపురంలో వైభవంగా కొనసాగుతున్న శ్రీ పార్వతి సమేత ● రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ● పువ్వాళ్ళ దుర్గా ప్రసాదరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయలు వీరభద్రం యాదవ్,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి





**తెలుగు వెలుగు,కామేపల్లి:** పండితాపురంలో కొలువైన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాదరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ లు పుచ్చకాయ వీరభద్ర యాదవ్, ధనియాకుల హనుమంతరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ రావు ను మల్లి బాబు యాదవ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.ఈనెల 8 నుండి 11 వరకు 4 రోజులు పాటు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహో త్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి.ఈ వేడుకలలో భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్,ధరావత్ అనురాధ,శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు,దిండిగల శబరినాథ్,దొడ్ల వేణు,బత్తుల వీరబాబు,పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు,బత్తుల వీరబాబు,బత్తుల ఉపేందర్, దండగల దేవేంద్ర,దొడ్ల మల్లేశం, బొగ్గారపు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ వైష్ణవి స్కూల్ ANNUAL DAY వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ వైష్ణవి స్కూల్ ANNUAL DAY వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , మాజీ జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు... శ్రీ వైష్ణవి స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే గారిని పుష్ప గుచ్చంతో సత్కరించి శాలువాతో సన్మానించారు... విద్యార్థుల అద్భుత డ్యాన్స్ ప్రదర్శన చేశారని ఎమ్మెల్యే తెలిపారు... అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు...ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు... తల్లిదండ్రులు విద్యార్థులపై ఆశలు పెట్టుకుంటారు... వారి ఆశలు నెరవేరే విధంగా అంకిత భావంతో పనిచేయాలని చెప్పారు... కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ చైర్మన్ విజయ్ ,మాజీ సీడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో చెత్త ఇక్కడకు తరలిస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :** రాజమహేంద్రవరం,కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్లు తో పాటు చుట్టుపక్కల మున్సిపాలిటీల చెత్తను తరలించేందుకు అనపర్తి నియోజకవర్గం బలభద్ర పురం,కాపవరం ప్రాంతాల ను పరిశీలించడం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే నల్లమిల్లి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బలబద్రపురం, కాపవరం గ్రామాల్లో మున్సిపాలిటీల నుండి వచ్చే చెత్తను తెచ్చి సంపద, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తారని పత్రికల్లో వచ్చిన వార్తలపై స్పందించారు. వైసిపి ప్రభుత్వం నిర్వాకంతో వచ్చిన గ్రాసిమ్ పరిశ్రమ కారణంగా ప్రజలు క్యాన్సర్ బారిన పడుతుంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్నా నిర్వాహకం ఇదా అంటూ ఆయన మండిపడ్డారు. ఆనాడు తెలుగుదేశంతో పాటు మిగతా రాజకీయ పక్షాలు పబ్లిక్ హియరింగ్ లో గ్రాసిమ్ ఇండస్ట్రీ స్థాపన తీవ్రంగా వ్యతిరేకించిన వైసీపీ ప్రభుత్వం ఆ సంస్థతో కుమ్మక్కై రసాయనాల పరిశ్రమ, కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమ స్థాపించగా వందలాది వాహనాలు తిరుగుతూ తీవ్ర కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని ఎమ్మెల్యే నల్లమిల్లి విమర్శించారు. ఎక్కడనుండో చెత్తను నియోజకవర్గంలోకి తీసుకువచ్చే విధంగా కలెక్టర్ల ప్రతిపాదనపై ఎమ్మెల్యే నల్లమిల్లి తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక ప్రజల అభిప్రాయం, అవసరం, ఎమ్మెల్యే, సర్పంచ్, ఎంపిటిసిలకు సమాచారం ఇవ్వరా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రతిపాదన అంగీకరించేది లేదని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రాసిమ్ ఇండస్ట్రీ కాలుష్యం వల్ల ఇక్కడ ప్రజలు క్యాన్సర్ బారిన పడటానికి కారణమనే అభిప్రాయం ప్రజల్లో ఉందని ఇటువంటి పరిస్థితుల్లో తూర్పు, కాకినాడ జిల్లాలోని మున్సిపాలిటీల నుండి వచ్చే చెత్తను ఇక్కడికి తీసుకువచ్చి పరిశ్రమ స్థాపిస్తే బలభద్రపురం, కాపవరం గ్రామాల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఖాళీ చేసి వెళ్లిపోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవేదన వ్యక్తంచేశారు.వందలాది వాహనాలు చెత్త నింపుకుని గ్రామాల్లో తిరుగుతా ఉంటే ప్రజలు ఎలా నివసించగలరని ఎమ్మెల్యే నిలదీశారు.స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు మేము దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.సిఎం, డిప్యూటీ సీఎం, మునిసిపల్ మంత్రి,, లోకేష్ దృష్టికి విషయాన్ని తీసికెళ్ళతానని ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రతిపాదన ఆగాల్సిందేనని హెచ్చరించారు.అసలు ఈ ప్రాంత ప్రజలను అధికారులు ఏమి చేయదల్చుకున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రశ్నించారు.ఈ విషయంలో అవసరమైతే ఏ స్థాయిలో అయినా పోరాడటానికి సిద్ధమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘాటుగా హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎన్ డి ఏ నేతలు ఉన్నారు.

# రిఫ్రెష్ఓ హెూటల్ అండ్ ప్లే సెంటర్‌ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల ప్రతినిధి:** స్థానిక నందమూరి నగర్ శంకర్ పెట్రోల్ బంకు పక్కన నూతనంగా కె.నరసింహుడు , వేణుగోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన రిఫ్రెష్ఓ వెజ్ అండ్ నాన్ వెజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్ అండ్ ప్లే సెంటర్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రస్తుత బిజీ లైఫ్ లో యువతకు , ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఎంతో అవసరం , అలాంటి వారికి ఉల్లాసాన్ని ఇచ్చే ప్రదేశం రిఫ్రెష్ఓ హెూటల్ అండ్ ప్లే సెంటర్ అని తెలిపారు .. అలాగే వీరి దగ్గర నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారం అందించడం అలాగే ఆటలాడుకోవడానికి మినీ స్టేడియం కలదని తెలిపారు ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అనంతరం హెూటల్ నిర్వాహకులు కె.నరసింహుడు , వేణుగోపాల్ రెడ్డి లను ఎన్ఎండి ఫిరోజ్ అభినందించారు ... ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , తాటి కొండ బుగ్గ రాముడు , జాకీర్ , ఇలియాస్ , అక్రమ్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా, నంద్యాల పట్టణ ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

● ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాయలసీమ రీజియన్ అధ్యక్షులు దండే దస్తగిరి అధ్యక్షతన సమావేశం

● ముఖ్య అతిథిగా హాజరై కమిటీలను అధికారికంగా ప్రకటించిన ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్య రాజు



**నంద్యాల ప్రతినిధి :** ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ, నంద్యాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని ఏకగ్రీవంగా, అధికారికంగా ఎన్నుకోవడం జరిగిందని రాయలసీమ రీజియన్ ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ appsa రాష్ట్ర అధ్యక్షులు సుబ్రమణ్య రాజు కమిటీలను అధికారికంగా ప్రకటించడం జరిగిందని, నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజే అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ఏ సమస్య వచ్చినా రాష్ట్రస్థాయి నాయకత్వం అండగా ఉంటుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేట్ పాఠశాలకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యరాజు తెలిపారు. నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా సాయి స్కూలు బత్తిన వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా బాలాకాడమీ రవీంద్రనాథ్, జిల్లా కార్యదర్శిగా కే.ఆర్.ఆర్ స్కూల్ వాసుదేవారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా నాగరాజరావు, జిల్లా సహాయ కార్యదర్శిగా రాజనాల సుధాకర్ ని ఎన్నుకోవడం జరిగిందని అలాగే నంద్యాల పట్టణ గౌరవాధ్యక్షులుగా రసూల్ ఆజాద్, పట్టణ అధ్యక్షులుగా సమత బాలచంద్రుడు, కార్యదర్శిగా శ్రీనివాస పాండే, కోశాధికారిగా న్యామతుల్లా, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్ లను అధికారికంగా సుబ్రహ్మణ్య రాజు ప్రకటించడం జరిగింది. అప్స రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి అపూర్వ అనుభవమున్న దండే దస్తగిరి నాయకత్వంలో ప్రైవేట్ పాఠశాల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు.తిరుపతి జిల్లా అప్స అధ్యక్షులు రమేష్ బాబు, తిరుపతి జిల్లా అప్సా కమిటీ మురళీమోహన్, రవి కిండర్ గార్టెన్ కరస్పాండెంట్ పడకండ్ల సుబ్రహ్మణ్యం, పిరమిడ్ స్కూల్ కరస్పాండెంట్ సాగర్ రెడ్డి, నారాయణ స్కూలు చంద్ర, సెయింట్ జాన్స్ స్కూలు టైటస్ విజయ్ కుమార్ తదితర కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

# అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా





**నంద్యాల ప్రతినిధి :** నంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పి మంద.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు నంద్యాల తాలూకా ఎస్ ఐ గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గల ,సుగాలిమెట్ట, అబాండం తండా, అయ్యలూరు , స్కందా వెంచర్ బిల్లలాపురం, పంప్ హౌజ్,చెరువు కట్ట గ్రామాల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని డ్రోన్ ద్వారా పర్యవేక్షించారు. డ్రోన్ ద్వారా బహిరంగంగా మద్యం సేవించినా వారి పై 8 కేసులు నమోదు చేశారు.

# మహిళామణులకు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు



**కర్నూలు ప్రతినిధి :** తొలిసారిగా ఉచిత ప్రసూతి సంరక్షణ అవగాహనఅంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మహిళామణులకు కర్నూలు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ సిఇఓ డాక్టర్ చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియచేశారు.శనివారం కర్నూలు జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తొలిసారిగా ఉచిత ప్రసూతి సంరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి 200మంది గర్భిణీ స్త్రీలు హాజరయ్యారు.ప్రముఖ యోగా కోచ్ అనుసుయ గర్భిణీ స్త్రీల కోసం యోగా సెషన్ నిర్వహించారు. డాక్టర్ లు యోగా సెషన్,బర్త్ ప్రాసెస్,బ్రెచ్ ఫీడింగ్ అవేర్నెస్,అవేర్నెస్ ఆన్ పెయిన్ లెస్ లబోరు గురించి అవగాహనా కల్పించారు.అనంతరం సిఇఓ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో మహిళామణుల సౌకార్యార్థం తొలిసారిగా ఉచిత ప్రసూతి సంరక్షణ అవగాహన కార్యక్రమం ప్రారంభించిన్నట్లు చెప్పారు.ఇకపై కర్నూలు మహిళల సంక్షేమం కోసం కామినేని ఆసుపత్రి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. ప్రఖ్యాత గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రుతి మాట్లాడుతూ జెమ్‌కేర్ కామినేని ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రతి నెల రెండవ శనివారం ఎటువంటి రుసుము లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు.కావున గర్భిణీ స్త్రీలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా.శృతి,అనస్థీషియాలజిస్ట్ లు డాక్టర్ ఆదిత్య,డా.మాధవి,డా.హిమబిందు,పిల్లల వైద్య నిపుణులు డా.గౌరవ్,డా.భరత్ రెడ్డి,ఎండి సిఈఓ డా.చంద్రశేఖర్,జనరల్ సర్జన్ డా.బాలమురళీకృష్ణ,ఆర్థో సర్జన్ డా.రవిబాబు,హృద్రోగ నిపుణులు డా.రాఘవేంద్ర చెరుకూరి,అత్యవసర విభాగం డాక్టర్ రామమోహన్ రెడ్డి,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ గణేష్, డిప్యూటీ జనరల్ మేనేజర్‌నదీమ్,కార్యకలాపాలు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ కీన్ కౌల్,తదితరులు పాల్గున్నారు.

# రెండు కోట్ల రూపాయలతో స్మశాన వాటిక ఆధునికీరణ చేస్తాం

● అంజుమన్ సంస్థ అధ్యక్షులు ఎన్ఎండి ఖుద్దూస్





**నంద్యాల ప్రతినిధి :** నంద్యాల పట్టణంలో భీమవరం రోడ్డులోని పురాతన స్మశాన వాటికను రెండు కోట్ల రూపాయలతో ఆధునికీరణస్తున్నట్లు అంజుమన్ సంస్థ అధ్యక్షులు ఎన్ఎండిఖుద్దూస్ తెలియజేశారుపవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని మసీదులకు నాలుగున్నర లక్షల విలువచేసే జానీమాజ్లను ఆదివారం అంజుమన్ షాదీఖానాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎన్ఎండి ఖుద్దూస్ జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి జమాతే ఇస్లామి హిందూ సభ్యులు అబ్దుల్ సమ్మద్ మరియు సంస్థ సభ్యులు పాల్గొని పట్టణంలోని అన్ని మసీదులకు నాలుగున్నర లక్ష రూపాయలు విలువ చేసే జానీమాజ్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ తర్వాత పట్టణంలోని పురాతన స్మశాన వాటికను అత్యంత సుందరంగా ఆధునికరణకు శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు రెండు కోట్ల రూపాయలతో ఆధునికరణ చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు ముస్లిం సోదరులు ఈ కార్యక్రమానికి సహకరించాలన్నారు

# గిద్దలూరు అభివృద్దే లక్ష్యం: గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు ప్రతినిధి:** గిద్దలూరు పట్టణ అభివృద్దే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ముండ్లపాడు రోడ్డులో రూ. 10 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎస్ టి పి ప్రాజెక్ట్ (మురుగునీరు శుద్ధి కేంద్రం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని భూమి పూజా శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, గిద్దలూరు నగర పంచాయతీని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయటమే తన లక్ష్యమన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మున్సిపల్ శాఖ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన రాకేష్ రెడ్డి





**ఖానాపూరం మర్చి 09:** ఖానపురం మండలం లోని మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దు రాములు పెద్ద కుమారుడు ఎద్దు చితేష్ యాదవ్ వివాహ మహెూత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై నూతన దంపతులు కృష్ణలేఖచితేష్ యాదవ్ లకు శుభాశీస్సులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య ,వల్లెపు శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి పూలు నాయక్ తేజావత్ బాలు ఆబోతు అశోక్ ఏషబోయిన పురుషోత్తం భూషబోయిన రాజు ఆబోతు రాజు దబెటి ఉపేందర్ బొల్లు మురళి తొట్ల వెంకన్న గొంది నాగేశ్వరరావు తదితరులు హాజరైనారు

# పూర్వ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం



**నర్సంపేట, మర్చి 09:** నర్సంపేట ప్రజ్ఞ జూనియర్ కళాశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మార్చి 2025 నాడు గుంజేడు ముసలమ్మ తల్లి ఆధ్వర్యంలో 2007 2009 బైపీసీ ప్రజ్ఞ కాలేజ్ విద్యార్థులు గెట్ టుగెదర్ చేయడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు. ఊడుగుల విష్ణు అబ్బురబోయిన సురేష్ అనుమాల మధు గుండబోయిన రాజేందర్ జగన్ మధు శ్రావణ్ రెడ్డి ఈసం నరేష్ ఈసం మహేందర్ అదే విధంగా కత్తుల రాజు కార్తీక్ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిట్యాల, మార్చి 9 :** చిట్యాల మండల కేంద్రంలో 1998 – 1999 సంవత్సరం లో చిట్యాల ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం , విద్యార్థులు కలుసుకునీ చిన్ననాటి జ్ఞాపకాలను తీపి గుర్తులను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు తదనంతరం గురువులను శాలువాలతో సన్మానించి మెమొంటో అందజేసి పాదాభివందనం చేశారు తర్వాత పాటలు పాడుతూ డాన్స్ లు చూస్తూ ఆనందంలో మునిగితేలారు చివరగా ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తామని నిర్ణయం తీసుకున్నారు ఎవరైతే చదువు పైన ఆసక్తి ఉండి ఆర్థికంగా లేక చదువుకోలేని స్థితిలో ఉన్నారో వారందరిని చదివించే బాధ్యత తీసుకుంటామని, స్నేహితులకు ఏ ఆపద వచ్చినా సహాయం చేయడానికి ముందు వరుసలో ఉంటామని నిర్ణయం తీసుకున్నారు ఈ సందర్భంలో కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గురువులు ఐతే రాజయ్య, ఐలయ్య, రాంమోహన్, సోమేశ్వర్, బిక్షపతి , వెంకటేశ్వర్లు,మురళీధర్ మరియు విద్యార్థులు జన్నె యుగేందర్, బాలవేణి రాంబాబు, తూముల విజేందర్, తాటిపెల్లి శ్రీను, కోడెల నరేందర్, గోల్కొండ మొగిలి, కోడెల సమ్మయ్య, కోడెల అశోక్, సిరిపురం నర్సింగం, ధనలక్ష్మి,ఈగ శ్రీధర్, తిరుమల,మమత,సుమలత,సరిత, తదితరులు పాల్గొన్నారు

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
సోమవారం,
10 మార్చి 2025


# బిజెపి పార్టీని, బిజెపి నాయకులను దూషించిన ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

● డిఐజికి పిర్యాదు ● రాష్ట్ర బిజెపి అధిష్టానానికి,డిజిపి దృష్టికి తీసుకొని వెళుతా.

● నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు.

**నంద్యాల ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కొందరు పోలీస్ అధికారులు వైసిపి నాయకుల కొమ్ముకాస్తున్నట్టు తెలుస్తోంది.మండలంలో వైసిపి కి చెందిన బలమైన వర్గం బిజెపి లో చేరడంతో మింగుడుపడని వైసిపి నాయకులు పోలీస్ అధికారులను ఉసిగొలిపినట్టు తెలుస్తోంది. పార్టీలో చేరిన వారిని కించపరిచేవిధంగా మాట్లాడుతూ,చివరకు పార్టీ లను దూషించే స్థాయికి కొందరు పోలీస్ అధికారులు ఉన్నారు.వైసిపి నాయకుల కోసం బిజెపి నాయకులను,బిజెపి పార్టీని ఓ ఎస్. ఐ .దూషించిన సంఘటన నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యా లూరు గ్రామంలో చోటుచేసుకుంది.ఈ సంఘటనపై నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు మీడియా తో మాట్లాడుతూ యాలూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఇటీవల బిజెపి పార్టీలో చేరిన విషయం తెలిసిందే అన్నారు.మండలంలో వైసిపి నాయకులకు పెద్ద ఎదురుదెబ్బ తగలడంతో వైసిపి నాయకులకు దిక్కుతోచనీ పరిస్థితి ఎదురైందని అన్నారు.మండలంలోని కొందరి నాయకుల సూచనల మేరకు గోస్పాడు ఎస్. ఐ. యాలూరు గ్రామం లో ఇటీవల బిజెపి పార్టీలో చేరిన నాయకుల ఇల్లవద్దకు ఉదయాన్నే వెళ్లి బెల్ట్ షాపులు నడుపుతున్నారని వంకతో వారి ఇళ్లవద్ద నడి రోడ్డులో కించపరిచే విధంగా నాయకులను మాట్లాడుతూ,మహిళలు అని చూడకుండా పత్రికల్లో రాయని విధంగా ప్రవర్తించి,బిజెపి పార్టీని దూషించారని అన్నారు. సంఘటన విషయాన్ని నాయకులు తన దృష్టికి తీసుకొని వచ్చారని అభిరుచి మదు పేర్కొన్నారు.గ్రామంలో జరిగిన సంఘటనను విచారించిన తర్వాత జరిగిన విషయాన్ని డి. ఐ. జి.దృష్టికి తీసుకొని వెళ్లినట్లు ఆయన తెలిపారు. బిజెపి న్నాయకులను, మహిళలను కించపరిచే విధంగా మాట్లాడి,బిజెపి పార్టీ నీ



దూషించిన గోస్పాడు ఎస్. ఐ.పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీస్ అధికారులు స్పందించకుంటే రాష్ట్ర బిజెపి అధిష్ఠానం,డి.జి. పి.దృష్టికి తీసుకొని వెళతానని పేర్కొన్నారు.పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.పోలీస్ శాఖ బిజెపి పార్టీ నాయకుల ను గౌరవంగా చూడాలని,ఎస్. ఐ.ప్రవర్తన మారాలని అన్నారు.



## శ్రీశైలంలో అన్న సత్రాలకు ఆదర్శనీయం కరివేణ సత్రం: ఒలేక్రా సంస్థ చైర్మెన్ కేవీ ప్రదీప్

**శ్రీశైలం ప్రతినిధి:** శ్రీశైల మహా క్షేత్రంలో యాత్రికులకు సేవలు అందించడంలో అఖిల భారత బ్రాహ్మణ కరివేణ నిత్యాన్నదాన సత్రం అన్ని సత్రాలకు ఆదర్శనీయంగా ఉండటం హర్షించదగినదని ఒలెక్ట్రా సంస్థ చైర్మన్ కేవీ ప్రదీప్ అన్నారు. ఆదివారం కరివేణ సత్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 136 ఏళ్ల క్రితం శ్రీశైల క్షేత్రంలో ప్రారంభమైన నిత్యాన్నదాన సత్రం యాత్రికులకు సేవలందిస్తూ ప్రస్తుతం భారతదేశంలోని ప్రముఖ క్షేత్రాల్లో శాఖలుగా విస్తరించడం అభినందనీయమని అన్నారు. దేవస్థానం సూచనలతో కులమతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండేలా వసతి, భోజన సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు సత్ర నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా అరుణాచలం, భద్రాచల ంలో భవన నిర్మాణాలతోపాటు తిరుమల తిరుపతి, అయోధ్య నగరంలో కూడా కరివేణ నిత్యాన్నదాన సేవలు త్వరలో ప్రారం భించనున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. ఇప్పటివరకు దేశ విదేశా ల నుంచి సత్రం అభివృద్ధికి సహకరించిన దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసు కున్నారు. సమావేశంలో అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కామరాజు నరేంద్ర, కోశాధికారి హరిహరరావు, చిదంబరరావు, ప్రదీప్ కుమార్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ స్థానాల్లో బలహీన వర్గాలకే పెద్దపీట వేసిన తెలుగుదేశం పార్టీ

-టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వహిద్ హుస్సేన్




**నంద్యాల ప్రతినిధి :**ఎమ్మెల్సీ స్థానాల్లో బలహీన వర్గాలకే పెద్దపీట వేసిన తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వహిద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వెనకబడిన వర్గాలను ఆది నుంచి ఆదరిస్తున్న టీడీపీ తాజాగా ప్రకటించిన 3 ఎమ్మెల్సీ స్థానాలను కూడా బీసీ, ఎస్సీ వర్గాలకే కేటాయించిందన్నారు 5 ఎమ్మెల్సీ స్థానాలకు గాను పొత్తులో భాగంగా రెండు సీట్లు జనసేన, బీజేపీకి కేటాయించగా మిగిలిన 3 సీట్లకు టీడీపీ అభ్యర్థులను ప్రకటించిందని,అందులో రెండు బీసీలకు, ఒకటి ఎస్సీకి టీడీపీ అధిష్టానం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుందన్నారుమూడు ప్రాంతాల్లోంచి ఒక్కొక్కరిని ఎంపిక చేసిందని,రాయలసీమలోని కర్నూలు జిల్లాకు చెందిన బీసీ సామాజికవర్గ నేత బీటీ నాయుడుకి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిందన్నారు. పార్టీలో మొదటి నుంచీ అంటిపెట్టుకుని ఉన్న బీదా రవిచంద్రకు కూడా పార్టీ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించిందన్నారు. యువతను ప్రోత్సహించడం, మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో ఎస్సీ సామాజికవర్గం నుంచి శ్రీకాకుళానికి చెందిన మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె కావలి గ్రీష్మకు పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు టీడీపీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికైన ముగ్గురు నేతలూ బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన వారిని బట్టి చూస్తే ఆ వర్గాలకు టీడీపీ ఇస్తున్న ప్రాధాన్యత ఏంటనేది మరోసారి స్పష్టమైందన్నారు.

# కవులు నడయాడిన అహోబిల క్షేత్రం



● తొమ్మిది రూపాల్లో నరసింహుడు దర్శనమిచ్చే ఏకైక క్షేత్రం ● పురాణాల్లో క్షేత్ర విశిష్టత ప్రస్తావన ● మహిమాన్వితం నవనారసింహ క్షేత్రం అహోబిలం

**ఆళ్లగడ్డ ప్రతినిధి:** అహోబిల శ్రీలక్ష్మీనరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి 12 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకుంటారు. భూమి మీద వెలసిన నాలుగు ప్రముఖ నరసింహ క్షేత్రాలు అహోబిలం ఒకటి నా నరసింహస్వామి తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చే ఏకైక పుణ్య క్షేత్రం అహోబిలం కావడం విశేషం.**పురాణ ఇతిహాసం....** %రాక్షసుడైన హిరణ్యకశ్యపుని సంహరించేందుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుని రక్షించేందుకు మహావిష్ణువు నరసింహ అవతారం లో స్తంభం నుంచి ఉద్భవించిన స్థలమే ఈ అహోబిల క్షేత్రం. రాక్షస సంహారం అనంతరం ఉగ్ర రూపుడైన స్వామి ఇదే గడ్డపై నడయాడి పావనం చేశారు. ఈ పావన క్షేత్రం విశిష్టత గురించి వ్యాస మహర్షి తన బ్రహ్మాండపురాణంలో 10 అధ్యాయములు,1046 శ్లోకాలను వర్ణించారు. అహోబిలేసుని



దర్శించిన శివుడు, రాముడు, వెంకటేశ్వరుడు కృతయుగంలో హిరణ్యకశిపుని సంహరించిన అనంతరం కోపంతో విధ్వంశం సృష్టిస్తున్న ఉగ్ర నరసింహ స్వామిని శాంతింప చేసేందుకు పరమశివుడు నరసింహ మంత్ర రాజము స్తోత్రము స్తుతి%శీ%చడం బ్రహ్మాండ పురాణంలో పేర్కొన్నారు. అందుకే ఎగువ అహోబిలంలో గర్భగుడి ప్రక్కన ఉన్న జ్వాలా నరసింహ స్వామిని ఆరాధిస్తున్న పరమశివుడు మనకు దర్శనమిస్తారు. త్రేతాయుగంలో శ్రీరాముడు దండకారణ్యంలో సీతాదేవి అన్వేషణలో భాగంగా అహోబిల నరసింహ స్వామిని దర్శించి నృసింహ పంచామృత స్తోత్రం ఆరాధించినట్లు విష్ణుపురాణంలో వర్ణించారు. ద్వాపర యుగమున పంచపాండవులు అహోబిల నరసింహ శ్రీమద్భాగవతము ఉంది. వెంకటేశ్వర స్వామి, పద్మావతిదేవి విలంబీ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి శుక్రవారం నాడు జరిగిన వివాహం సందర్భంగా చేసిన ప్రసాదాన్ని నరసింహ స్వామికి నివేదించాల్సిందిగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మదేవుని ఆదేశించినట్లు వేంకటాచల మహత్యం గ్రంథము ద్వారా మనకు తెలుస్తోంది. ఈ విషయాన్ని శ్రీ వెంకటేశానా వివాహకాలే సంపూజితం సర్వవిధోహ చారైహిః అనే గ్రంథంలో వర్ణించారు. వెంకటేశ్వర స్వామిని ప్రతిష్ఠించి వివాహం చేసుకున్నాడు. కావున ఈ నాటికి శ్రీ నరసింహస్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా తిరుమల, తిరుపతి దేవస్థానం వారు ప్రతి ఏడాది స్వామికి సమర్పిస్తారు.**ఆదిశంకరుడికి హస్త ప్రధానం.....** ఆదిశంకరాచార్యులు పరకాయ ప్రవేశం చేసినప్పుడు తన చేతులు కోల్పోయిన నందున ఉగ్ర నరసింహ స్వామిని కరావలంబ స్తోత్రము చేయగా చేతులు తిరిగి వచ్చినట్లు చరిత్ర గ్రంథాల ద్వారా తెలుస్తోంది. **శ్రీనాథ కవి సార్వభౌముడు....** శ్రీనాథ కవిసార్వభౌముడు అహోబిలం గురించి తాను రచించిన కాశీఖండంలో వర్ణించారు. ఆయన రాజమహేంద్రవరాన్ని ఏలుతున్న వీరభద్రారెడ్డి అనే రాజు కొలువు లో ఉండి వేదాద్రి నరసింహ స్వామి అహోబిలం క్షేత్రం గురించి తన గ్రంథంలో వివరించారు. **ఎర్ర ప్రగడ......** క్రీశ 14వ శతాబ్దంలో వేమారెడ్డి రాజు కొలువులో ఉండి అహోబిల క్షేత్రం దర్శించి స్వామి వారి



పై పురాణాలు హరివంశము అనే గ్రంథాలను రచించారు. గుడిమెట్లు కట్టించారని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది . **ఆళ్వారుల సందర్శన....** పావన క్షేత్రానికి ముఖ్యమైన ఆళ్వారులు కూడా వచ్చి వెంకటేశ్వరున్ని దర్శించుకున్నట్లు మనకు ఆధారాలు లభిస్తున్నాయి. గురుపరం పరాధీన లో వైష్ణవ సంప్రదాయాన్ని ప్రచారం చేసేందుకు రామానుజాచార్యులు 11వ శతాబ్దంలో క్షేత్రాన్ని దర్శించి నరసింహ స్వామిని పూజించి వారి అనుగ్రహాన్ని పొందారని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత వైష్ణవ పరం పరాధీన తోనే శ్రీ నిగమాంత దేశిక స్వామి అనే పండితుడు భారత దేశ యాత్ర చేసినప్పుడు అహోబిల క్షేత్రాన్ని దర్శించినట్లు ఆధారాల ద్వారా తెలుస్తోంది. అహోబిలం లో వెలసిన నరసింహస్వామి పురాణ పురుషుల గొప్ప కవుల ఆరాధన అర్థమవుతోంది. **నిర్మాణం...**అహోబిల ఆలయాన్ని కాకతీయ రాజులు రెడ్డిరాజులు నిర్మించినట్లు తెలుస్తోంది. దిగువ అహోబిలం లోని అంతరాలయంలో 14వ శతాబ్దం నాటి కాకతీయ రాజుల శైలి కనిపిస్తుంది. ఆలయ ఇతర నిర్మాణాలు 15 16వ శతాబ్దాలలో నరసింహరాయలు. శ్రీకృష్ణదేవరాయలు, రెడ్డిరాజులు ఎగువ అహోబిలం నిర్మాణానికి పరిమితమయ్యారు. **చరిత్రపుటల్లో....** ఈ క్షేత్రాన్ని పలువురు చక్రవర్తులు, రాజులు, సామంతులు, పాలెగాళ్ళు దర్శించుకుని స్వామిని కొలిచినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. 11వ శతాబ్దంలో చాళుక్యులు, కాకతీయులు, విజయనగర రాజులు, రెడ్డిరాజులు స్వామి మూల మూర్తి ని దర్శించి క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. కాకతీయ వంశంలో చివరి రాజైన ప్రతాపరుద్రుడు 13వ శతాబ్దంలో ఈ ప్రాంత పర్యటనకు వచ్చారు. ప్రతి రోజూ పూజలు చేసేవారు ఈ ప్రాంతంలో కూడా అదే శివుని విగ్రహం కోసం బంగారం తో తయారు చేయగా ఆశ్చర్యంగా నరసింహస్వామి రూపం వచ్చిందట. రావడంతో ఈ క్షేత్రంలో నరసింహ స్వామి మహత్యం తెలుసుకుని వెంటనే దర్శించుకుని విశేష పూజలు చేశారు. స్వామి విగ్రహాలు నిర్మించడమే కాక ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల ప్రతినిధి:** పట్టణంలోని బంగారు అంగళ్ళ వీధిలో హజరత్ జమాల్ బాషా దర్గా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫిరోజ్ హాజరైన అందరినీ ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దర్గా పీఠాధిపతులు, కమిటీ సభ్యులు, బంగారం అంగళ్ళ వ్యాపారస్తులు, స్వర్ణకార కార్మికులు, ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇలాంటి పవిత్ర సందర్భాలు సమాజంలోని ఐక్యతను బలపరుస్తాయన్నారు.అలాగే నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు

# టన్నెల్ లో విషాదం ఇంజినీర్ మృతదేహం గుర్తింపు



**కర్నూలు జిల్లా :**రాష్ట్రంలో తీవ్ర విషాదాన్ని నింపిన ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెస్క్యూ సిబ్బంది టన్నెల్ లోని టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్) ముందు భాగంలో ఓ మృతదేహాన్ని గుర్తించారు. మృతదే హానికి కుడి చేయి, ఎడమ కాలు మాత్రమే కనిపించగా, చేతికి ఉన్న కడియాన్ని బట్టి అతను ఇంజినీర్ గుర్ద్రీప్ సింగ్ గా గుర్తిస్తున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. అతడి మృతదేహాన్ని సాయంత్రం నాటికి పూర్తిగా వెలికి తీసే పనులు జరుగుతున్నాయి.– మరిన్ని మృతదేహాల అనుమానంరెస్క్యూ బృందం ఇంకా అన్వేషణ కొనసాగిస్తుండగా, టన్నెల్ లో మరిన్ని మృతదేహాలు చిక్కుకొని ఉండే అవకాశముందని భావిస్తున్నారు. టీబీఎం మెషీన్ చుట్టుపక్కల శీఘ్రంగా శోధన చర్యలు చేపట్టారు.– కొనసాగుతున్న రక్షణ చర్యలుఈ ప్రమాదానికి గల కారణాలపై పరిశీలన జరుగుతున్నప్పటికీ, ప్రాణ నష్టం మరింత పెరగకూడదనే దృష్టితో అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. మిగిలిన మృతదేహాల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు. అధికారుల ప్రకారం, పూర్తి వివరాలు అధికారికంగా త్వరలో ప్రకటించనున్నారు.నాగర్ కర్నూలు జిల్లాలో ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ కూలిన ఘటన విషాదకరంగా మారింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికులు గల్లంతయ్యారు. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వ బలగాలు, రెస్క్యూ మేనేజ్మెంట్లు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు స్పష్టమైన ఆచూకీ లభించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి బృందాలు, కేంద్ర బలగాలను రంగంలోకి దింపినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. చివరి ప్రయత్నంగా కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పించారు. బెల్జియన్ మాలినోస్ జాతికి చెందిన ఈ కుక్కలు 15 మీటర్ల లోతులో ఉన్న మనుషుల అవశేషాలను గుర్తించే సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రమాద స్థలానికి 100 మీటర్ల దూరంలోని డీ–2 పాయింట్‌లో ఈ కుక్కలు మనుషుల ఆనవాళ్లను గుర్తించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఒక మృతదేహం బయటపడడంతో అంతటా విషాదం నెలకొంది.

# అమ్మ అడిగిందని ఆమెను తీసుకొని స్కూటర్ మీద తీర్థయాత్రలు



**కర్ణాటక :**అనుబంధాల చిక్కదనం తగ్గిపోతున్న ఈ రోజుల్లో అమ్మ కోసం.. ఆమె నోటి నుంచి వచ్చిన మాట కోసం లక్షల జీతాన్ని వదిలేసి.. ఆమెను తీసుకొని తీర్థయాత్రలు చేస్తున్న ఈ సూపర్ కొడుకు గురించి తెలుసు కోవాల్సింది. నలుగురికి చెప్పా ల్సిందే. తీర్థయాత్రల్ని స్కూటర్ మీద చేస్తున్న ఈ అమ్మాకొడుకులు.. ఇప్పటికి 92 వేల కి.మీ. ప్రయాణించారు. త్వరలోనే లక్ష కిలోమీటర్ల మార్కును చేరుకోవటానికి దగ్గరగా ఉన్నారు. ఇంతకూ ఆ అమ్మా.. కొడుకుల కథేంటి? వారెందుకు తీర్థయాత్రల ట్రిప్ పెట్టుకున్నారు? ఇంతకూ ఈ సూపర్ కొడుకు ఏమంటారు? అన్న వివరాల్లోకి వెళితే..కర్ణాటకలోని మైసూర్ కు చెందిన క్రిష్ణకుమార్ ఐటీ ఉద్యోగి. రూ.లక్షల్లో జీతం వచ్చేది. నాలుగేళ్ల క్రితం వారింట్లో చోటు చేసుకున్న విషాదం మొత్తం సీన్ మారిపోయేలా చేసింది. నాలుగేళ్ల క్రితం క్రిష్ణకుమార్ తండ్రి దక్షిణామూర్తి అకాలమరణం చెందారు. దీంతో అతడి తల్లి రత్నమ్మ మనోవేదనకు గురయ్యారు. ఒక్కడే కొడుకు కావటంతో ఇంటికి వచ్చేశారు క్రిష్ణకుమార్.తీర్థయాత్రలు చేద్దామని తల్లి కోరటంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన అతను 2018 జనవరి 14న యాత్ర మొదలు పెట్టారు. తండ్రి ఇష్టంగా కొనుక్కున్న స్కూటర్ మీదనే ప్రయాణించాలని నిర్ణయించారు.ఇప్పటివరకు కేరళ.. తమిళనాడు.. పుదుచ్చేరి.. కర్ణాటక.. తెలంగాణ.. గోవా.. నాగాలాండ్.. త్రిపుర.. అసోం.. మేఘాలయ.. మిజోరం.. మహారాష్ట్ర.. ఆంధ్రప్రదేశ్ లతో పాటు నేపాల్.. భూటాన్.. మయన్మార్ దేశాల్లోని ఆలయాల్ని దర్శించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 92,591 కిలోమీటర్లు తిరిగినట్లుగా చెప్పారు. ప్రస్తుతం కాకినాడలోని రాఘవేంద్రస్వామి మఠాన్ని సంద ర్శించారు. ఇలాంటి కొడుకులు ఎంతమందికి ఉంటారు చెప్పండి? అందుకే.. ఇతడు సూపర్ కొడుకుగా చెప్పాలి.

# ‘జట్టులో ఆడాలంటే కోడలపై చీటింగ్ కేసు పెట్టాలని ఒత్తిడి’



**నరసరావుపేట :**దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ పైనా.. ఆయన కొడుకు మీదా పెట్టిన చీటింగ్ కేసును రాజీ చేసుకున్నారు మాజీ రంజీ క్రికెటర్ నాగరాజు. తాజాగా నరసరావుపేట కోర్టులో జరిగిన లోక్అదాలత్ లో ఈ కేసుపై రాజీ పడినట్లుగా పేర్కొన్నారు. కేసు రాజీ అనంతరం మీడియాలో మాట్లాడిన నాగరాజు సంచలన విషయాల్ని వెల్లడించారు.తనపై వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి.. ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ఒత్తిడి చేయటంతోనే తాను కోడెల శివప్రసాద రావు.. ఆయన కొడుకు శివరామక్రిష్ణ లపై చీటింగ్ కేసు పెట్టినట్లుగా స్పష్టం చేశారు. వారి పైన కేసు పెడితేనే రంజీ క్రికెట్ లో ఆడే అవకాశం ఇస్తామని బెదిరింపులకు దిగినట్లు చెప్పారు.ఈ కారణంగానే రైల్వే లో ఉద్యోగం ఇప్పిస్తామని రూ.15 లక్షలు లంచం అడిగారని.. కోడెల శివప్రసాదరావు.. ఆయన కొడుకు శివరామక్రిష్ణలపై కేసు పెట్టినట్లు చెప్పారు. ఆంధ్రా టీంలో ఆడనివ్వరన్న భయంతోనే కేసు పెట్టానని.. తన కంప్లైంట్ లోవాస్తవం లేదని పేర్కొన్నారు.ఈ కారణంగానే లోక్ అదాలత్ కు హాజరై కేసు విషయంలో రాజీ చేసుకున్నట్లుగా పేర్కొన్నారు.

# రష్యా నుంచి కొనుగోలు చేసిన ముడిచమురు లెక్కలు బయటకు



**రష్యా :**ఉక్రెయిన్ తో సాగుతున్న యుద్ధం వేళ రష్యా మీద పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించటం తెలిసిందే. దీంతో.. రష్యా తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులకు గురైంది. ఇలాంటి వేళ.. రష్యా నుంచి భారీ ఎత్తున ముడిచమురును తక్కువ ధరకు మన దేశం కొనుగోలు చేయటం తెలిసిందే. ఈ కొనుగోలుకు సంబం ధించిన ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. ఉక్రెయిన్ తో యుద్ధం ఆరంభం నుంచి ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ దాదాపు 112.5 బిలియన్ యూరోల ముడిచమురును కొనుగోలు చేసినట్లుగా సెంట్రల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ ఒక రిపోర్టులో వెల్లడించింది.మన రూపాయిల్లో చెప్పాలంటే ఇది రూ.1.5 లక్షల కోట్లతో సమానం. ఇందులో శిలాజ ఇంధనాలకు సంబంధించి రష్యాకు లభించిన చెల్లింపు వివరాలు ఇందులో ఉన్నాయి. యుద్ధం ఆరంభం నుంచి రష్యా శిలాజ ఇంధన ఎగుమతుల ద్వారా 835 బిలియన్ యూరోల ఆదాయాన్ని ఆర్జించింది. రష్యా నుంచి భారీగా ముడిచమురు కొనుగోలు చేసిన దేశాల్లోచైనా 235 బిలియన్ యూరోల ఇంధనాల్ని కొనుగోలు చేసింది. భారత్ 205.84బిలియన్ యూరోల ఇంధనాల్ని కొనుగోలు చేసింది.ఇలా కొన్న ఇంధనాల్లో బొగ్గు.. గ్యాస్.. ముడి చమురు ఉన్నాయి. యుద్ధం కారణంగా విధించిన ఆంక్షలతో రష్యా చమురు చౌకగా లభిస్తున్న నేపథ్యంలో భారీ ఎత్తున కొనుగోళ్లు చేపట్టింది. దీంతో చౌకగా ఇంధనాలు లభించాయి. అయితే..ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చిందంటున్నారు. అప్పట్లో బ్యారెల్ కు 18 – 20 శాతం వరకు రాయితీ లభించగా.. ఇప్పుడు మాత్రం మూడు శాతం మాత్రమే రాయితీ లభిస్తున్నట్లుగా వెల్లడైంది.

# ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను అనౌన్స్.. ఎవరికి ఛాన్స్ దక్కిందంటే ?



**అమరావతి:**ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఎమ్మెల్యే కోటా ఐదింటిలో ఒక స్థానాన్ని మిత్రపక్షం జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరఫున కొణిదెల నాగబాబు నామినేషన్ కూడా వేశారు. మిగతా నాలుగు స్థానాల కోసం తెదేపాలో తీవ్ర పోటీ నెలకొంది. ఈ క్రమంలోనే ఒక స్థానాన్ని బీజేపీకి కేటాయించి.. మిగిలిన మూడు స్థానాలకు టీడీపీ అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటించింది.

ఛాన్స్ దక్కించుకున్న వారిలో కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడు ఉన్నారు. వీరిలో గ్రీష్మ ఎస్సీ వర్గానికి చెందిన వారు కాగా.. బీద రవిచంద్ర, బీటీ నాయుడు బీసీ వర్గానికి చెందిన వారు. చివరి నిమిషంలో భాజపా పెద్దల నుంచి ఒత్తిడి రావడంతో ఆ పార్టీకి ఒక సీటు కేటాయించినట్టు తెలుస్తోంది.ఇక ఎమ్మెల్సీ స్థానం ఆశించిన వారిలో సుమారు 25 మంది ఉన్నారు. వారిలో దాదాపు 10 మంది మాత్రం సీరియస్‌గా ప్రయతనలు చేసినట్టు సమాచారం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను సైతం తమకు మద్దతుగా ఉన్న నాయకులతో పాటు కలిసినట్టుగా కూడా చెబుతున్నారు. కానీ ఈసారి ఛాన్స్ దక్కని వారికి 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయని అప్పుడు అవకాశం కల్పిస్తామని ఆశావహులకు పార్టీ పెద్దలు సర్ది చెబుతున్నారు.బీజేపీకి ఒక సీటు సర్దుబాటు చేయడంతో ఒక స్థానాన్ని ఇవ్వాల్సి వచ్చిందని అంటున్నారు సీనియర్ నేతలు. ఇప్పటికే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్‌కు అధిష్ఠానం నుంచి ఫోన్లు వెళ్లినట్టు సమాచారం. ఇక ఛాన్స్ దక్కించుకున్న నేతలు సీఎం చంద్రబాబు, లోకేష్ లకు తమ కృతజ్ఞతలు చెబుతున్నారు.

# ఫస్ట్ ప్లేస్: ఏపీలో బీపీ కేసులు కోనసీమ జిల్లా.. షుగర్ లో క్రిష్ణా



**అమరావతి:క్రిష్ణా జిల్లా :**ఏపీలో బీపీ పేషెంట్లు.. షుగర్ రోగుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వీలుగా ఏపీలో మూడు సర్వేలు నిర్వహిస్తున్నారు. బీపీ.. షుగర్.. క్యాన్సర్ కు సంబంధించి ఏపీలో ఎంత మందిఇబ్బంది పడుతున్న వైనాన్ని గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఈ సర్వేల్లో రెండు సర్వేల ఫలితాలు వెలుగు చూశాయి. అందులో షాకింగ్ నిజాలు బయటకు వచ్చాయి.ఈ రిపోర్టు ప్రకారం ఏపీలో 14.73 శాతం మంది బీపీతో.. 11.78 శాతం మంది షుగర్ తోనూ బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. బీపీలో కోనసీమ జిల్లా మొదటిస్థానంలో ఉండగా.. షుగర్ వ్యాధిలో క్రిష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉన్నట్లుగా గుర్తించారు. రాష్ట్రంలోని 18 ఏళ్లు దాటిన వారు 4.09 కోట్ల మంది ఉండగా.. వీరి నుంచి సేకరించిన సమాచారంతో ఈ వివరాలు బయటకు వచ్చాయి.

ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక ప్రశ్నావళి ద్వారా కుటుంబ సభ్యుల వివరాల్ని సేకరించి.. పరీక్షలు చేస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని స్థానిక వైద్యాధికారి మరోసారి టెస్టులు చేసి నిర్ధారిస్తున్నారు. ఇప్పటివరకు చేసిన సర్వేలో బీపీ.. షుగర్ కేసులు అధికంగా కోస్తా జిల్లాల్లోనే ఎక్కువగా ఉన్నాయని తేల్చారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. గిరిజనులు ఎక్కువగా ఉండే అల్లూరి సీతారా మరాజు.. పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలు ఈ ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు.ఉప్పు తక్కువగా తినేవారు.. శారీరక శ్రమ ఎక్కువగా చేసే ప్రజలు ఉన్న జిల్లాల్లో అనారోగ్య సమస్యలుతక్కువగా నమోదవుతున్నట్లుగా తేల్చారు. బీపీ ఎక్కువగా ఉన్న 5 జిల్లాల్లో కోనసీమ 19.3 శాతం.. క్రిష్ణా 18.5 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 18.1 శాతం.. ఏలూరు జిల్లా 17.4 శాతం.. బాపట్ల జిల్లా 16.6 శాతం ఉండగా.. బీపీతో బాధ పడుతున్న వారు తక్కువగా ఉన్న జిల్లాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా 7.6 శాతం.. కర్నూలు 7.6 శాతం.. అనంతపురం 7.8 శాతం.. శ్రీసత్యసాయి 7.9 శాతం.. పార్వతీపురం మన్యం 9.3 శాతం ఉన్నట్లుగా గుర్తించారు.షుగర్ లో టాప్ ఐదు జిల్లాల విషయానికి వస్తే క్రిష్ణా జిల్లా 14.9 శాతం.. బాపట్ల జిల్లా14.2 వాతం.. గుంటూరు 14.3 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 14 శాతం మంది బాధ పడుతున్నట్లు గుర్తించారు. అదే సమయంలో అతి తక్కువ షుగర్ కేసులు నమోదైన జిల్లాల జాబితాలో అల్లూరి సీతారామరాజు జిల్లా 2.6 శాతం.. కర్నూలు జిల్లా 4.8 శాతం.. పార్వతీపురం మన్యం 5.4 శాతం.. సత్యసాయి జిల్లా 5.9 శాతం ఉన్నట్లుగా గుర్తించారు. క్యాన్సర్ తో బాధ పడుతున్న వారి సర్వే ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారు. మరికొద్ది వారాల్లోనే వెల్లడి కానున్నాయి.

# ఒకటి తగ్గింది.. అతిథి మర్యాద లేకుండా చేసింది? నెల్లూరులో యుద్ధం కంటిన్యూ



**నెల్లూరు:**ఒకరు నెల్లూరు పెద్దారెడ్డి.. ఇంకొకరు నెల్లూరు టీడీపీ పెద్ద మంత్రి. ఈ ఇద్దరి మధ్య కొన్నాళ్లుగా కొనసాగుతున్న అంతర్గత యుద్ధం ఇప్పుడు రోడ్డెక్కుతుందా? అనే అనుమానాలు మొదల య్యాయి. తన నియోజకవర్గంలో భారీ ఎత్తున చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలే అతిథులుగా పిలిచి శంకుస్థాపనలు చేయించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార పార్టీలో కలకలం రేపారు. పైకి ఆయన చెబుతున్న మాటలు ఆదర్శంగా కనిపిస్తున్నా, ఆయన కొట్టిన దెబ్బ తన పక్క నియోజకవర్గ ఎమ్మెల్యే, సాక్ష్యాత్తూ మున్సిపల్ మంత్రి నారాయణకు పెద్ద దెబ్బగానే పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో అంతా బాగున్నా, కార్పొరేషన్ లో ఒకటి తగ్గింది అంటూ పదేపదే ఆ మధ్య చెప్పిన శ్రీధర్ రెడ్డి.. ఆ ఒకటి తగ్గడానికి ప్రతీకారంగా ఇప్పుడు ‘అతిథి మర్యద’ తెరపైకి తెచ్చారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంచి మాటకారి. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్ రెడ్డి మాస్ లీడర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండా ఆయనది విలక్షణ వ్యక్తిత్వంగా చెబుతారు. దూకుడుగా రాజకీయ చేయడంతోపాటు ప్రత్యర్థులను చిత్తుచేసేలా ఆయన పన్నే వ్యూహాలు ఒకంతట ఎవరికీ అంతుబట్టవు. ఈ శైలితోనే గత ప్రభుత్వంతో విభేదించి ఆయన టీడీపీలో చేరారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూనే అప్పట్లో తన ఫోన్ ట్యాపింగు జరుగుతోందని కోటంరెడ్డి చేసిన ఆరోపణలు భూకంపం తెప్పించాయి. ఇక నెల్లూరులో తిరుగులేదనుకున్న వైసీపీకి బీటలు వారాయి. కోటంరెడ్డి తర్వాత ఆ పార్టీ నుంచి కీలక నేతలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి టీడీపీలో చేరారు. దీంతో దాదాపు రెండు దశాబ్దాల తర్వాత నెల్లూరులో టీడీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈ పరిస్థితుల్లో కోటంరెడ్డికి టీడీపీలో మంచి స్థానం ఉంటుందని ఊహించారు. అయితే ఆయన అభిమానులు ఊహించిన దానికి ప్రస్తుతం జరుగుతున్నదానికి పొంతన లేకపోవడంతో శ్రీధర్ రెడ్డి మళ్లీ తన అస్త్రాలకు పదును పెడుతున్నట్లు చెబుతున్నారు.

నెల్లూరు నగరంలో రెండు నియోజకవర్గాలు ఉండగా, నెల్లూరు సిటీ నుంచి మంత్రి నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రూరల్ నియోజకవర్గానికి కోటంరెడ్డి ఎమ్మెల్యే. మున్సిపల్ మంత్రిగా నారాయణ రూరల్ నియోజకవర్గానికి రూ.40 కోట్లతో 105 పనులు మంజూరు చేశారు. తన నియోజకవర్గానికి ఏ ఏ పనులు కావాలో అడిగి తీసుకున్న కోటంరెడ్డి మంత్రి నారాయణకు మాత్రం గట్టి ఝలక్ ఇచ్చారని టాక్ వినిపిస్తోంది. ఈ రోజు ఒకేసారి ప్రారంభమైన మున్సిపల్ పనులకు ప్రజలే అతిథులుగా ప్రకటించి మంత్రి నారాయణను పక్కన పెట్టేలా చేశారు కోటంరెడ్డి. ప్రజలు కాకుండా ఇంకెవరితో పనులు చేయించినా నారాయణతో డైరెక్ట్ ఫైటుకు దిగినట్లేనని సంకేతాలిచ్చినట్లు అవుతుందని భావించిన కోటంరెడ్డి తనదైన స్టైల్ లో ఇన్ డైరెక్ట్ స్ట్రోక్ ఇచ్చారని అంటున్నారు.నెల్లూరు కార్పొరేషన్ లో రూరల్ నియోజకవర్గానికి చెందిన 26 డివిజన్లు ఉన్నాయి. అయితే కార్పొరేషన్ పై తన ఆధిపత్యం ఉండేలా మంత్రి నారాయణ వ్యవహరిస్తున్నారని గత కొంత కాలంగా కోటంరెడ్డి గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలో కొద్ది నెలల క్రితం ఒకటి తగ్గింది అంటూ పుష్ప డైలాగ్ పేల్చి చర్చకు తెరలేపారు. అయితే వెంటనే టీడీపీ అధిష్టానం కలగజేసుకుని సర్దిచెప్పడంతో అప్పట్లో వివాదం టీ కప్పులో తుఫానులో తేలిపోయింది. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పనిచేసినా, మళ్లీ ఇప్పుడు నారాయణ ప్రభావం లేకుండా చేసేలా కోటంరెడ్డి వేసిన వ్యూహమే అంతుబట్టడం లేదు. ఇద్దరి మధ్య గ్యాప్ కంటిన్యూ అవుతుందా? అనే సందేహాలకు మరోమారు తెరలేపింది. ఏది ఏమైనా నెల్లూరు పెద్దారెడ్డిగా చెప్పే కోటంరెడ్డి ఆలోచన ఏంటో? తక్షణం తెలుసుకోవాల్సివుంది. లేదంటే మళ్లీ పాత రోజులకు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని టీడీపీ కేడర్ హెచ్చరిస్తున్నారు.

# నా పరిస్థితి పగోడికి కూడా రావద్దు..బోరుగడ్డ అనిల్ సెల్ఫీ



**అనంతపురం:**గత నాలుగు నెలలుగా కూటమి ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తున్నదని బోరుగడ్డ అనిల్ ఓ ఎమోషనల్ వీడియో విడుదల చేశారు. కంటతడి పెట్టుకుంటూ ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నానని ఆయన తెలిపారు.


తనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ వల్ల ప్రాణహాని ఉందని, వాళ్ల నుంచి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తనకు ఏదైనా జరిగితే, అందుకు పవన్ కల్యాణ్, లోకేశ్ బాధ్యత వహించాలని అన్నారు. తాను భగవంతుడు, జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మినహా ఎవర్నీ నమ్మనని స్పష్టం చేశారు.అనంతపురంలో తనకు బెయిల్ వచ్చే సమయంలో పోలీసులు కుట్ర పన్నారని, థర్డ్ డిగ్రీ ఇచ్చారని.. నాకు బ్లడ్ కూడా క్లాట్ అయ్యిందని.. కర్నూలులో తనను చిత్రహింసలు పెట్టారని ఆరోపించారు. తన తల్లి అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారని, ఆమెను చూసుకోవాల్సింది తానేనని పేర్కొన్నారు.అయితే, తన తల్లి ఆరోగ్యం విషయంలో తాను కోర్టుకు తప్పుడు ధ్రువ పత్రా లు సమర్పించానంటూ పోలీసులు ఆరోపిస్తున్నారని, ఆ సమయంలో తాను జైల్లో ఉండగా నకిలీ ధ్రువపత్రాలు ఎలా సృష్టిస్తానని ప్రశ్నించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, న్యాయవ్యవస్థను గౌరవిస్తానని స్పష్టం చేశారు.ప్రస్తుతం చెన్నైలో ఉంటూ తన తల్లిని చూసుకుంటున్నానని, తనకు జగన్, వైసీపీ మినహా మరెవరూ దిక్కులేరని వాపోయారు. తనకు బ ం ు ు ల అడ్డుకుంటున్నారని,ఎవరికీ చేశారు.

# కేరళ జాగిలాలు పసిగట్టాయి.. 16 రోజులకు దొరికిన మనుషుల ఆచూకీ



**కర్నూలు :**నాగర్ కర్నూలు జిల్లాలో ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ కూలిన ఘటన విషాదకరంగా మారింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికులు గల్లంతయ్యారు. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వ బలగాలు, రెస్క్యూ మేనేజ్మెంట్లు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు స్పష్టమైన ఆచూకీ లభించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి బృందాలు, కేంద్ర బలగాలను రంగంలోకి దింపినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. చివరి ప్రయత్నంగా కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పించారు. బెల్జియన్ మాలినోస్ జాతికి చెందిన ఈ కుక్కలు 15 మీటర్ల లోతులో ఉన్న మనుషుల అవశేషాలను గుర్తించే సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రమాద స్థలానికి 100 మీటర్ల దూరంలోని డీ–2 పాయింట్‌లో ఈ కుక్కలు మనుషుల ఆనవాళ్లను గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు.– సహాయక చర్యలకు అవరోధాలుఎస్ ఎల్ బీ సీ టన్నెల్‌లో బురద భారీగా పేరుకుపోవడం, మట్టితో కూడిన నీరు ప్రవహించడంతో సహాయక చర్యలు అంతరాయానికి గురయ్యాయి. సొరంగం తవ్వుతున్న సమయంలో పై కప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో, కార్మికుల ఆచూకీ కనుగొనడం కష్టమైపోయింది. గత 16 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, ఆశించిన ఫలితాలు రాలేదు.కేరళ ప్రభుత్వం ప్రకృతి విపత్తుల సమయంలో ఈ క్యాడవర్ డాగ్స్‌ను విస్తృతంగా ఉపయోగిస్తుంది. చనిపోయిన వారి మృతదేహాలను పసిగట్టడంలో ఈ కుక్కలు ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగి ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక జాతి కుక్కలను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. కుక్కలు మృతదేహాల ఆనవాళ్లను గుర్తించినప్పటికీ, వాటిని బయటకు తీసుకురావడం పెద్ద సవా లుగా మారింది.– మరిన్ని సవాళ్లుసహాయక చర్యల్లో ప్రధాన సమస్యగా విరిగిపడిన మట్టి, బురద, రాళ్లు మారాయి. భారీగా పేరుకున్న బురదను తొలగించకపోతే, కార్మికులను బయటికి తీసుకురావడం అసాధ్యమని అధికారులు చెబుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. ఆదివారం సాయంత్రం వరకు కార్మికుల ఆచూకీపై కీలక సమాచారం వెల్లడి కావొచ్చని భావిస్తున్నారు. అయితే, నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇన్ని రోజులుగా టన్నెల్లో చిక్కుకుపోయిన కార్మికులు ప్రాణాలతో ఉన్న అవకాశాలు లేకపోలేదని వారు చెబుతున్నారు. కానీ, ప్రభుత్వం ఈ వాదనను ఖండిస్తోంది.ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సహాయక బృందాలు మరింత మెరుగైన వ్యూహాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. బురదను, విరిగిపడిన మట్టిని తొలగించేందుకు అధునాతన పద్ధతులను అన్వేషించాలి. కార్మికుల ఆచూకీని మారింది.

# ఎంత సేపు పనిచేయాలి.. సౌమ్య స్వామినాథన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ :**దేశంలో పనిగంటలపై చర్చ తీవ్రమవుతోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే ఎక్కువసేపు పని చేయాల్సి వస్తుందని కొందరు భావిస్తుంటే, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిమిత గంటల పని చేయడం ఉత్తమమని మరికొందరు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు.–అధిక పని గంటలు.. శరీరంపై ప్రభావంస్వామినాథన్ మాట్లాడుతూ 'ఎక్కువసేపు పని చేయడం వల్ల సామర్థ్యం తగ్గుతుందని, అలసిపోయినప్పుడు శరీరం చెప్పినట్లు వినాలని' సూచించారు. కొంతకాలం పాటు అధికంగా పని చేయడం సాధ్యమేనని, అయితే దీర్ఘకాలం పాటు అలాంటి పని తీరు కొనసాగించడం శ్రేయస్కరమికాదని పేర్కొన్నారు. కోవిడ్–19 మహమ్మారి సమయంలో వైద్య, ఆరోగ్య రంగాల్లోని వారు రెండేళ్ల పాటు తీవ్ర ఒత్తిడిలో పనిచేశారని, దీని ప్రభావంగా కొందరు వృత్తులనే విడిచిపెట్టాల్సి వచ్చిందని వివరించారు.–ఉత్పాదకతకు విరామం అవసరంఉత్పాదకతను మెరుగుపరచాలంటే కేవలం గంటల కొద్దీ పనిచేయడం కంటే, మానసిక విశ్రాంతిని కూడా ప్రాధాన్యత ఇవ్వాలని స్వామినాథన్ సూచించారు. "మీరు టేబుల్ వద్ద 12 గంటలు కూర్చుంటే సరిపోదు. ఎనిమిది గంటల తర్వాత మీ పనితీరు ఎలా ఉందో విశ్లేషించుకోవాలి. గంటల సంఖ్యకంటే పని నాణ్యత ప్రధానంగా ఉండాలి" అని ఆమె అభిప్రాయపడ్డారు. అదనంగా, మానవ శరీరానికి నిద్ర అత్యవసరమని, మంచి నిద్ర తీసుకోకపోతే ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు.–భారత కార్మికులపై వివిధ అభిప్రాయాలుభారత యువత వారానికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. కొందరు దీనిని సమర్థిస్తుండగా, మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ ఈ వ్యాఖ్యలకు మరింత ఊతమిస్తూ, వారానికి 90 గంటలు పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పిన విషయం మరోసారి చర్చకు దారి తీసింది.– సమతుల్యమైన విధానం అవసరంపని గంటలు పెంచితేనే ఉత్పాదకత పెరుగుతుందని అనుకోవడం సరైన దృక్కోణం కాదని, దాని స్థానంలో సమతుల్యమైన పని–జీవిత సమతుల్యతపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. దేశ అభివృద్ధికి, వ్యక్తిగత ఆరోగ్యానికి హానికరం కాకుండా సమతుల్య విధానాన్ని అవలంభించడం అవసరం. పునరాలోచన అవసరమైన ఈ సమస్యపై సమాజంలోని అన్ని వర్గాలు చర్చించి సమతుల్య నిర్ణయాన్ని తీసుకోవడం సమాజ హితానికి తోడ్పడుతుంది.

# మహిళ అనుమానాస్పద మరణం : హోటల్ గదిలో మిస్టరీ



**విశాఖపట్నం:**విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఓ హోటల్ గదిలో ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పదంగా మరణించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆమె మరణానికి సంబంధించిన అనేక అనుమానాలు తలెత్తుతుండటం, భర్త, పిల్లలు అమెరికాలో ఉండటం మరింత మిస్టరీగా మారింది. ఈ ఘటన గురువారం చోటుచేసుకోగా శనివారం వెలుగు చూడటం దీనిపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది.
– ఈ మహిళ ఎవరు?సీతమ్మధారకు చెందిన 48ఏళ్ల ఈ మహిళ అమెరికాలో స్థిరపడ్డారు. విశాఖకు చెందిన డాక్టర్ శ్రీధర్ (52) కూడా అమెరికాలోనే స్థిరపడ్డారు. వీరి మధ్య స్నేహం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల మహిళ విశాఖకు రావటానికి కారణం ద్వారకానగర్‌లోని ఒక ప్రైవేటు స్థలాన్ని లీజ్ ఒప్పందం చేసుకోవడమే. శ్రీధర్ కూడా నెల క్రితమే విశాఖకు వచ్చి, హోటల్ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆమె కూడా అదే హోటల్ గదిలో ఉంటుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.– శ్రీధర్ ఫిర్యాదు ఏమిటి?గురువారం మధ్యాహ్నం బాత్రూంలోని షవర్‌కు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లుగా శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు త్రీ టౌన్ సీఐ తెలిపారు. అయితే బాత్రూంలో ఉరి వేసుకున్న దాఖలాలు లేవని, ఆమె అనారోగ్యంతో మరణించినట్లు మరో స్టేట్ మెంట్ ఇచ్చారు. దీనిపై విచారణ జరిపే క్రమంలో డాక్టర్ శ్రీధర్ ఫోన్‌లో ఉన్న కొన్ని వీడియోలు బయటకు రావడం, వారిద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం అందడం మరింత అనుమానాస్పదంగా మారింది.– ఆత్మహత్యా? హత్యా?ఈ పరిణామాల నేపథ్యంలో ఆమె మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నారా? లేక హత్యకు గురయ్యారా? అన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పోస్టుమార్టం టైంకి శరీరం ఉబ్బిపోయి ఉండటంతో పాటు, దుర్వాసన వస్తోందని మార్చురీ వర్గాలు పేర్కొన్నాయి. మహిళ భర్త అమెరికా నుంచి విశాఖ రానున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మరణానికి గల అసలు కారణం తెలియనుంది. ఈ సంఘటన విశాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పోలీసులు ప్రస్తుతం ఈ కేసును లోతుగా విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చేదాకా ఏ విషయంపైనా తుది నిర్ణయానికి రావడానికి వీలు లేదని పోలీసులు తెలిపారు. మహిళ మృతితోపాటు, ఆమెకు, శ్రీధర్ మధ్య ఉన్న సంబంధం, గొడవల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.దీనిపై పోలీసులు ఇప్పటివరకూ తెలియాల్సి ఉంది.

# 40 వేల కోట్లతో అమరావతి పనులు.. ముహూర్తం రెడీ!



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. గత ఐదేళ్లలో పాడుబడినట్టుగా మారిన రాజధాని ప్రాంతాన్ని గత 8 నెలలుగా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. కూటమి సర్కారు రాగానే అమరావతిని ప్రాధాన్యంగా పెట్టుకుని పనులు చేపట్టింది. అయితే.. కొన్ని కొన్ని ప్రాంతాలు చిట్టడవిని తలపించాయి. పైగా.. గత ఐదేళ్లలో పట్టించుకోకపోవడంతో.. 5 అడుగుల మేరకు నీరు నిలిచిపోయి.. మరికొన్ని ప్రాంతాలు చెరువులు, కుంటలను తలపించాయి. దీంతో రూ.కోట్లు ఖర్చు చేసిన కూటమి సర్కారు వాటన్నింటినీ బాగు చేయించింది.ఈ క్రమంలోనే ఇప్పటికే ఉన్న నిర్మాణాల నాణ్యతపైనా హైదరాబాద్ ఐఐటీ నిపుణులను తీసుకువచ్చి పరిశీలనలు చేయించింది. వీటిని అన్ని కోణాల్లోనూ పరిశీలించిన నిపుణులు.. నాణ్యత పరంగా నిర్మాణాలు బాగున్నాయని తెలిపారు. ముమ్ముందు కూడా ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. పైగా రాజధాని కోసం వినియోగించిన స్టీల్, ఇసుక కూడా నాణ్యంగా ఉందని ఐఐటీ నిపుణులు సర్టిఫికెట్ ఇచ్చారు. దీంతో ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాలను యథాతథంగా కొనసాగించేందుకు అవకాశం ఏర్పడింది. మరోవైపు.. నూతన నిర్మాణాలకు కూడా ప్రభుత్వం టెండర్లు పిలిచింది.తాజాగా వీటిని ఈ నెల 10న ఖరారు చేయనున్నారు. అనంతరం.. 24 గంటల్లోనే పనులు చేపట్టాలని బిడ్డింగ్‌లో పాల్గొన్న అన్ని కంపెనీలకు ప్రభుత్వం తేల్చి చెప్పింది. అంటే.. మొత్తంగా ఈ నెల 12 నుంచి రాజధాని పనులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని తాజాగా మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. ఈ నెల 12 నుంచి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు చేపట్టిన బిడ్డింగులో 20కి పైగా కంపెనీలు పాల్గొన్నాయని.. వీటికి రెండు రోజుల్లో టెండర్లు ఖరారు చేయనున్నామని వివరించారు. అనంతరం 12వ తేదీన సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పనులు పునః ప్రారంభం అవుతాయని వివరించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న పనులను తొలి దశగా పేర్కొన్న మంత్రి నారా యణ.. ఈ దశలో 40 వేల కోట్ల రూపాయలతో పనులు చేపట్ట నున్నట్టు తెలిపారు. వీటిలో మంత్రుల భవనాలు, క్యాపిటల్ సిటీ, న్యాయమూర్తులు,ఐఏఎస్ల భవనాలు ఉన్నాయని తెలి పారు. సీడ్ క్యాపిటల్‌లో రహదారులను కూడా నిర్మించనున్నట్టు వివరించారు. పనులు వినియోగించనున్నట్టు మంత్రి తెలిపారు.

## చేనేత కార్మికులకు ప్రభుత్వం గుడ్ న్యూస్.. రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :**తెలంగాణలో చేనేత కార్మికులకు రాష్ట్ర సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. చేనేత కార్మికుల రుణమాఫీ పథకానికి రేవంత్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చేనేత కార్మి కులకు రూ.33 కోట్ల రుణమాఫీకి ప్రాథమిక అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకం ద్వారా ఒక్కో చేనేత కార్మికుడికి రూ.లక్ష వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్న రుణ బకాయిలను ప్రభుత్వం మాఫీ చేయబోతోంది. ఈ మేరకు ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతేడాది సెప్టెంబర్ 9న హైదరాబాద్ లోని జాతీయ చేనేత సాంకే తిక సంస్థ ప్రారంభోత్సవంలో చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటి ంచారు. ఈ క్రమంలోనే రుణమాఫీపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించి.. తాజాగా ఉత్తర్వులను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు చేనేత సంఘాలు, వివి ధ బ్యాంక్ులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేయ నుంది. ఇదిలా ఉండగా.. గత బీఆర్ఎస్ సర్కారు చేనేత కార్మికులకు 2017 వరకు రుణమాఫీ చేసింది. జిల్లా సహకార బ్యాంకుల నుంచి, జాతీయ బ్యాంకుల నుంచి మాఫీ చేసింది.

## రైల్వే వ్యాగన్స్.. మేడిన్ తెలంగాణ



**వరంగల్ జిల్లా :** తెలంగాణలో మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. దీనివల్ల వరంగల్ జిల్లా దశ దిశ మారడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం సగానికి పైగా పూర్తయింది. తుదిదశకు చేరుకుంటోంది.అదే– రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్. 160 ఎకరాల విస్తీర్ణంలో ఖాజీపేట్ వద్ద నిర్మితమౌతోంది. దీని నిర్మాణ వ్యయం 716 కోట్ల రూపాయలు. ఇక్కడ వ్యాగన్లు తయారు కానున్నాయి. సంవత్సరానికి 2,400 వ్యాగన్ల తయారీ సామర్థ్యంతో ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం కొనసాగుతోంది.2023 జులై 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆర్ఎంయు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. తొలుత దీన్ని వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్, పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ యూనిట్‌గా ప్రతిపాదించారు. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం దీని స్థాయిని పెంచింది. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా బదలాయించింది.దీనికి సంబంధించిన వివరాలు, ఫొటోలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇందులో 68 శాతం మెయిన్ షాప్ అంటే వ్యాగన్ల తయారీ కోసం కేటాయించిన యూనిట్ నిర్మాణం పూర్తయింది. మిగిలిన వాటిల్లో పెయింట్ వర్క్‌షాప్– 57, స్టోర్ వార్డు– 92, పిట్ ట్రావెర్సెస్–57, టెస్ట్ షాప్– 45 శాతం మేర నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నాయి.మరో ఏడాది కాలంలో నిర్మాణం పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ జోన్లకు ఇక్కడి నుంచే రైల్వే వ్యాగన్లు సరఫరా కావడం ఖాయంగా కనిపిస్తోంది. సంవత్సరానికి 2,400 వ్యాగన్లను తయారు చేయాలంటూ రైల్వే మంత్రిత్వ శాఖ భావిస్తోన్న నేపథ్యంలో– వీటి కొరత తీరుతుందని జీ కిషన్ రెడ్డి చెప్పారు.

## స్కూళ్లకు వేసవి సెలవుల పై తాజా నిర్ణయం



**మంగళగిరి :**తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరుగు తోంది. పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. ఎండలు అప్పుడే రికార్డు స్థాయిలో నమోదు అవుతు న్నాయి. దీంతో.. పరీక్షలు పూర్తవుతేనే ఈ సారి వేసవి సెలవులు ప్రకటించాలని డిసైడ్ అయ్యారు. ఈ వేసవి లో విద్యార్థులకు 45 రోజుల పాటు వేసవి సెలవులు రాను న్నాయి. ఈ మేరకు విద్యా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది.రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పాఠశాలల నిర్వహణ.. పరీక్షల పైన విద్యా శాఖ అధికారులు అప్రమత్తం అవుతున్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒంటిపూట బడులు అమలు చేయనున్నారు. మార్చి మొదటి వారం నుంచే నిర్వహించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా 15వ తేదీ నుంచి అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇక, వేసవి సెలవుల విషయంలోనూ కీలక ప్రతిపాదన లు సిద్ధమయ్యాయి. విద్యా క్యాలెండర్ లో తీసుకున్న నిర్ణయం మేరకు వేసవి సెలవుల్లో భాగంగా 45 రోజులకు పైగా వేసవి సెలవులు ఇవ్వనున్నారు.ఏప్రిల్ 24నుంచి సెలవులు ప్రకటించి తిరిగి జూన్ 12 నుంచి తరగతులు తిరిగి ప్రారంభం కానున్నాయి. అయితే, ప్రభుత్వం అధికారికంగా ఈ నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. ప్రభుత్వం తాజాగా విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణకు వీలుగా నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమాన్ని మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు పాఠశాలలో వేసవి సెలవుల వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. వచ్చే నూతన విద్యాసంవత్సరంలో అన్ని పాఠశాలల్లో కొనసాగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా నిత్యం విద్యార్థులు గంట సేపు ఆటలు ఆడేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## ఓ గాడ్.. జస్ట్ మిస్.. హౌరా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెను ప్రమాదం !



**అహ్మదాబాద్ :**అహ్మదాబాద్ నుంచి హౌరా జంక్షన్ మధ్య నడిచే హౌరా ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన గూడూరు రైల్వే జంక్షన్ పరిధిలో చోటు చేసుకుంది. తిరుపతి జిల్లాలోని గూడూరు అడవయ్య కాలనీ ప్రాంతంలో రైలు పట్టాలు విరిగాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే లోకో పైలట్‌ను అప్రమత్తం చేశారు. రెడ్ క్లాత్ ద్వారా లోకోపైలట్‌ను సునీల్ అనే వ్యక్తి అప్రమత్తం చేశాడు. దాంతో ఆయన రైలును నిలిపివేశారు. పట్టాలు విరగడంతో ఆ మార్గంలో సుమారు గంటపాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఇక రైల్వే అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు.ఇక ఈ రైలు అహ్మదాబాద్ నుంచి ఉదయం 00:15 గంటలకు బయలుదేరి మూడవ రోజు మధ్యాహ్నం 13:30 గంటలకు హౌరా జంక్షన్ చేరుకుంటుంది. దాదాపు 2,087 కిలోమీటర్ల దూరాన్ని 37 గంటల 15 నిమిషాల్లో పూర్తి చేస్తుంది. ఈ ప్రయాణంలో గుజరాత్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార?ండ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల వెళ్తుంది.

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం సిపి గౌస్ ఆలం



**కరీంనగర్ :**కరీంనగర్ క్రైమ్ ఆంధ్రప్రభశాంతి భద్రతల పరిరక్షణ తమ ధ్యేయమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలియజేశారు. ఆదివారం సిపిగా బాధ్యతలు స్వీకరించిన అనం తరం మాట్లాడుతూ అమలు చేస్తామని అయితే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవ హరి స్తామ న్నారు.ప్రజలతో మమేకమై పనిచేస్తామని, సమ స్యలు ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా పై పూర్తి నిఘా ఉంటుందన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీపీకి కమిషనర్ పరిధిలోని పోలీసు అధికారులు భాకాంక్షలు తెలియజేశారు.

# వహ్వా... మునక్కాడ!



## ● కలియుగ కల్పవృక్షం మునగ..

మునగ పేరు వినగానే గుర్తొచ్చేది సాంబారులో జుర్రుకునే మునక్కాడల రుచే. కానీ ఆఫ్రికన్ దేశాలకి మాత్రం మునగ అంటే పోషకాల్ని కురిపించే కల్పవృక్షం. భూగోళం మీదున్న సమస్త పోషకాహార లోపాల్నీ సకల రోగాల్నీ నివారించడానికి మునగను మించినది లేదని రకరకాల అధ్యయనాల ద్వారా తెలుసుకున్న ఆఫ్రికా దేశాలు పోషకాహార లోపంతో బాధపడే తల్లులూ పిల్లలకు మందులతోబాటు మునగాకు పొడినీ బోనస్‌గా ఇస్తున్నాయి. అందుకే మునగాకు టీ తాగడం వల్ల మధుమేహం తగ్గిందనీ పొడి తినడం వల్ల పాలు బాగా పడ్డాయనీ చెప్పే ఆఫ్రికన్ల సంఖ్య కోకొల్లలు. ఆనోటా ఈనోటా ఇది మనవరకూ వచ్చింది. 'పెరటి చెట్టు వైద్యానికి పనికిరాద'న్నట్లు నిన్నమొన్నటివరకూ మనం మునగ చెట్టుని పెద్దగా పట్టించుకోలేదు. తలపైకెత్తి దానివైపే చూడలేదు– సాంబారులోకి నాలుగు కాయలు అవసరమైనప్పుడు తప్ప. కానీ అమెరికాకి చెందిన 'ద ట్రీస్ ఫర్ లైఫ్' స్వచ్ఛంద సంస్థ మునగ చెట్టులోని అణువణువూ ఉపయోగపడుతుందన్న విషయాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసింది. దానికి పలు అంతర్జాతీయ సంస్థలూ శృతి కలిపాయి. ప్రపంచ దేశాలకు ఆ సంజీవని గురించి కథలుగా చెప్పడం ప్రారంభించాయి.ఐక్యరాజ్యసమితి కూడా మునగ ప్రాధాన్యతను గుర్తించి ఆ చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. దాంతో మన దృష్టీ అటు మళ్లింది. న్యూట్రిషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ సి.గోపాలన్, డాక్టర్ కమలా కృష్ణస్వామిలు మునగాకు లోగుట్టుని విప్పారు. వారికి ఆయుర్వేద వైద్యులూ తోడయ్యారు. అంతా కలిసి మరీ 'మునగ' మహత్యాన్ని కొనియాడుతున్నారు.

**ఏముంది మునగాకులో..?** 'బతికుంటే బలుసాకు తినొచ్చు'... ఓ పాత నానుడి. ఆ బలుసాకు ఏమోగానీ, 'రోజూ కాస్త మునగాకు తింటే చాలు, వందేళ్లు బతకొచ్చు' అన్నది కొత్త సామెత. ఎందుకంటే...వంద గ్రా. తాజా మునగాకుల్లో... నారింజల్లోకన్నా ఏడు రెట్లు సి–విటమిన్, క్యారెట్లలోకన్నా నాలుగింతల కాల్షియం, అరటిపండ్లలోకన్నా మూడు రెట్లు పొటాషియం, పాలకూరలోకన్నా మూడింతల ఐరన్, బాదంలోకన్నా మూడు రెట్లు విటమిన్– ఇ, పెరుగులోకన్నా రెండింతల ప్రొటీన్లూ ఉంటాయి.అంటే ఇరవై గ్రా.మునగాకు నుంచి మనిషికి నిత్యం అవసరమయ్యే ఎ,సి–విటమిన్లూ, వంద గ్రా.ఆకు నుంచి కాల్షియం, మూడొంతుల ఐరన్, సగం ప్రొటీన్లూ దొరుకుతాయి.అందుకే పోషకాహార లోపాన్ని నివారించడానికి దీన్ని మించినది లేదు. అంతెందుకు... ప్రపంచవ్యాప్తంగా ఏటా ఐదు లక్షల మంది విటమిన్–ఎ లోపం కారణంగానే అంధులవుతున్నారు. దీనికి మునగాకే మహత్తరమైన పరిష్కారం అంటున్నారు పోషక నిపుణులు. ఆ కారణంతోనే క్యూబా అధ్యక్షుడు ఫిడేల్ క్యాస్ట్రో మునగ చెట్లను పెంచి, ఆ కాయల్ని రోజూ తినేవాడట. 'ఒమేగా–3, 6, 9 ఫ్యాటీఆమ్లాలూ, సకల విటమిన్లూ, అన్ని రకాల అమైనో ఆమ్లాలు... మొత్తంగా 96 పోషకాలున్న ఒకే ఒక చెట్టు మునగ...పేదవాడి ఆహారం' అంటూ దాని గొప్పతనం గురించి పత్రికల్లో వ్యాసాలూ రాశాడు క్యాస్ట్రో. ఇప్పుడు క్యూబా వాసులు మునగాకుని పండించి, పొడి చేసి విక్రయిస్తున్నారు. భారత్ కూడా మునగ ఆకుల పొడిని ఎగుమతి చేయడం ప్రారంభించింది. కానీ ఆకుని తినడం పట్ల ఇప్పటికీ మనదగ్గర అలసత్వమే.నిజానికి ప్రాచీన కాలం నుంచీ ఆఫ్రికా దేశాల్లోనూ భారత్‌లోనూ తాజా మునగాకుల్ని తినే అలవాటు ఉంది. మధ్యలో మాయమై, మళ్లీ తెరమీదకొచ్చింది. టైమ్ మ్యాగజైన్ 'ద నెక్స్ట్ క్వినోవా'గా అభివర్ణించింది. దాంతో పాశ్చాత్య దేశాల్లో ఎండిన ఆకుల పొడిని స్మూతీలూ సలాడ్ల మీద చల్లుకోవడం, టీ, సప్లిమెంట్ల రూపంలో తీసుకోవడం అలవాటు చేసుకున్నారు. **ఎందుకంటే...** 100 గ్రా. ఎండిన ఆకుల్లో... పాలల్లో కన్నా 17 రెట్లు కాల్షియం, అరటిపండ్లలోకన్నా 15 రెట్లు పొటాషియం, క్యారెట్లలోకన్నా 10 రెట్లు విటమిన్–ఎ, పాలకూరలోకన్నా 25 రెట్లు ఐరన్... ఇలా చాలా లభిస్తాయి. మునగాకుని ఎండబెట్టి పొడి చేసుకునే తినాల్సిన అవసరం మనకి లేదు. తాజా మునగాకు పుష్కలం. ఒకప్పుడు శుభసూచకం కాదన్న కారణంతో పెరట్లో మునగ పెంచేవారు కాదు. కాలం మారింది. పట్టింపూ పోయింది. దాంతో కాయలకోసం చాలామందే పెంచుతున్నారు. కాబట్టి ఇతర ఆకుకూరల్లానే మునగాకుతో పప్పూ కూరలూ పచ్చళ్లూ పొడులూ రైస్ వెరైటీలూ కోఫ్తాలూ... అన్ని రకాలూ వండుకోవచ్చు. దోసెల్లో రొట్టెల్లో దట్టించినా రుచే. పొడిని టీ రూపంలో తాగొచ్చు, సూపుల్లో అన్నంలో కూరల్లో... ఎలా కావాలంటే అలా తినొచ్చు. అయితే ముదిరిన ఆకుల్లో పీచెక్కువ. కాబట్టి కుక్కర్‌లో ఉడికించాలన్నది నిపుణుల సలహా.

**ఔషధగుణాలెన్నో...** మరే చెట్టు ఆకులకీ లేనంత మహత్తు మునగాకుకి ఉంది. ఇది 300 వ్యాధుల్ని నివారించగలదు. మునగాకులో రోగనిరోధకశక్తిని పెంచే 46 యాంటీఆక్సిడెంట్లూ అనేకానేక బయోయాక్టివ్ పదార్థాలూ ఉండటంతో శాస్త్రవేత్తలు దీనిమీద పరిశోధనలు ముమ్మరం చేశారు. ఇందులోని ఓషధుల ప్రభావానికి శరీరంలోని బ్యాక్టీరియా, ఫంగస్‌లన్నీ పలాయన మంత్రం పఠిస్తాయి. క్యాన్సర్లూ అల్సర్లూ కనుచూపుమేర కనిపించవు. ఆల్జీమర్స్ ఎగిరిపోతుంది. బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ దరి చేరడానికి భయపడతాయి. గాయాలన్నీ మునగాకు పేస్టుతో గాయబ్.అంతేనా... రక్తహీనతతో బాధపడుతుంటే కాస్త వండిన మునగాకునో లేదా టీస్పూను పొడినో రోజూ వేడి వేడి అన్నంలో వేసుకుని తింటే ఐరన్ వృద్ధి, రక్తం సమృద్ధి. ఈరోజుల్లో పసివయసు దాటకుండానే కంటిజబ్బులనేకం. రేచీకటి బాధితులూ ఎక్కువే. వాటన్నింటినీ మునగాకులోని బీటాకెరోటిన్ నివారిస్తుందని ఇంటర్నేషనల్ ఐ ఫౌండేషన్ అంటోంది. ఇంటాబయటా అంతటా ధూళిమేఘాలే... కాలుష్యకాసారాలే. మరి ఆస్తమా, బ్రాంకైటిస్, ట్యుబర్క్యులోసిస్ పిలవకుండానే పలుకుతున్నాయి. ఊపిరితిత్తుల్లో తిష్ఠ వేస్తున్నాయి. అందుకే ఆకుల్ని సూపులా చేసుకుని రోజుకి రెండుసార్లు తీసుకుంటే లంగ్సులోని టాక్సిన్లు తొలగి, ఆ వ్యాధులన్నీ పారిపోతాయి. రజస్వలానంతరం అమ్మాయిలకి ఎన్ని కష్టాలో... కొందరిలో నెలసరి సమయంలో గడ్డలు పడుతుంటాయి. అప్పుడు ఆకులతో చేసిన సూపుని 21 రోజులపాటు క్రమం తప్పకుండా తీసుకుంటే సరి. మునగాకు రసం తాగితే గర్భసంచి సాగకుండా ప్రసవం సులభంగా అవుతుంది. పాలుపడని బాలింతలకి కాసిని నీళ్లలో ఉప్పు, మునగాకులు వేసి కాసేపాగి ఆ నీటిని వంపేసి ఆకుల్ని నేతితో తినిపిస్తే ఫలితం ఉంటుంది. పొడి రూపంలో ఇచ్చినా పాలు పుష్కలమే. డయేరియా, కామెర్లూ, కలరా బాధితుల బాధ కాదు. ఒకటే దాహం. నీరసం. అప్పుడు రోజుకి రెండుమూడుసార్లు గ్లాసు కొబ్బరినీళ్లలో టీస్పూను మునగాకు రసం, కొద్దిగా తేనె కలిపి తాగితే సరి. మూత్ర సమస్యలకీ మునగ బెస్ట్ మెడిసినే. ఆకుల్ని ముద్దలా చేసి క్యారెట్ రసంలో కలిపి పదిగంటలకోసారి తీసుకుంటే హానికర బాక్టీరియా, వైరస్‌లన్నీ తొలగిపోతాయి. ఆకుల్ని కణతలకి రుద్దితే తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. ఈ ఆకుల రసాన్ని నిమ్మరసంతో కలిపి మొటిమలమచ్చలు, బ్లాక్‌హెడ్స్ మీద రాస్తే అవి మాయమై చర్మం మెరుస్తుంది. స్కర్వీ, చర్మవ్యాధులు, ఆందోళనలకి మునగాకు టీ రుచికరమైన పరిష్కారం.

**వహ్వా... మునక్కాడ!** సీజన్‌లో చిటారుకొమ్మ వరకూ చిగురు కనబడకుండా కాసిన కాయలు చూసేవాళ్లకి కన్నులపండగ అయితే, ఆ కాయల రుచి తెలిసినవాళ్లకి విందుభోజనమే. దక్షిణాదిన సాంబారు, పులుసు, అవియల్ వంటల్లో మునక్కాడ కనిపించాల్సిందే. ఇక, బియ్యప్పిండి, బెల్లం లేదా అల్లంవెల్లుల్లి వేసి వండే మునగగుజ్జు కూర ఎవరికైనా నోరూరాల్సిందే. మునక్కాడలతో పట్టే నిల్వ పచ్చడి మహారుచి. మటన్‌లో మునక్కాడ పడితే నాన్‌వెజ్ ప్రియులకి పండగే. ఆకులతో పోలిస్తే కాయల్లో పోషకాల శాతం తక్కువే. కానీ మిగిలిన కూరగాయలతో పోలిస్తే ఎక్కువే. 'ఈ ఒక్క మునక్కాడ తినవూ బోలెడు బలం' అంటూ బామ్మలు బతిమిలాడి తినిపించడం చాలామందికి అనుభవమే. తెలిసి చెప్పినా తెలియక చెప్పినా అది నిజమే. మునక్కాడల్లోని యాంటీబయోటిక్ గుణాలు రక్తాన్ని శుద్ధి చేస్తేబీ కాల్షియం, ఐరన్‌లు ఎముకబలాన్నీ బరువునీ పెంచుతాయి. రక్తంలో చక్కెర శాతాన్నీ తగ్గిస్తాయి. పిత్తాశయం యమా జోష్‌గా పనిచేస్తుంది.శస్త్రచికిత్సానంతరం మునగాకునీ, మునక్కాడలనీ తింటే త్వరగా కోలుకుంటారని చెప్పడం తెలిసిందే. దానిక్కారణం మరేంటో కాదు, మునక్కాడల్లోని ఐరన్‌వల్ల హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందట. మునక్కాడల్ని మరిగించిన నీళ్లతో ఆవిరిపట్టడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలూ తగ్గుతాయి. వీటిని ఉడికించిన నీరు తాగితే చర్మం మెరుస్తుందట.'తరచూ జలుబు చేస్తోందా... జ్వరమొస్తోందా... అయితే రోజూ మునక్కాడలు తినండొహో' అంటూ చాటింపు వేస్తున్నారు ఆధునిక వైద్యులు. వాటిల్లోని విటమిన్–సి జలుబూ ఫ్లూ జ్వరాలకి ట్యాబ్లెట్‌లా పనిచేస్తుందట. వీటిని ఎక్కువగా తినేవాళ్లకి పొట్టలో నులిపురుగుల బాధ ఉండదు. ఈ ముక్కలను ఉడికించిన సూప్ డయేరియాకి చక్కని నివారణోపాయం. కీళ్లనొప్పులయితే పరారే. కాలేయం, ప్లీహ సంబంధిత వ్యాధులన్నీ హాయ్ చెప్పడానికే సందేహిస్తాయి. 'ఏమోయ్... ఇంకా పిల్లల్లేరా... అమ్మాయిని మునక్కాయ కూర వండమనోయ్...' అని ఏ పెద్దాయనో అంటే సరదాగా తీసుకోవద్దు. వీటిల్లోని జింక్ స్త్రీ, పురుషుల్లో వంధ్యత్వాన్ని తగ్గిస్తుంది. వీర్యం చిక్కబడుతుంది.నియాసిన్, రిబోఫ్లేవిన్, ఫోలిక్ యాసిడ్, పైరిడాక్సిన్ వంటి బి–కాంప్లెక్స్ విటమిన్లు మునక్కాడల్లోనూ సమృద్ధిగా దొరుకుతాయి. ఇవి సంక్లిష్ట పిండిపదార్థాలూ ప్రొటీన్లూ జీర్ణమయ్యేలా చేస్తాయి.ఏదేమైనా మునక్కాడలు ఎక్కువగా తినేవాళ్లలో రోగనిరోధకశక్తి ఎక్కువ. శ్వాససంబంధ సమస్యలు తక్కువ. వీటిల్లోని ప్రొటీన్లూ పీచూ కారణంగా పోషకాహార లోపమూ ఉండదు. నాడీవ్యవస్థ భేషుగ్గా పనిచేస్తుంది.

**పూలు... తేనెలూరు..!** పచ్చదనంతో కళకళలాడే దీని ఆకులూ కాయలే కాదు, సువాసనభరితమైన తెల్లని పూలూ ఔషధ నిల్వలే. ఆయుర్వేద వైద్యంలో వాడదగ్గవే. పూలతో కాచిన కషాయం లేదా టీ పిల్లతల్లుల్లో పాలు బాగా పడేలా చేస్తుంది. ఇది మూత్రవ్యాధుల నివారణకూ దోహదపడుతుంది. ఈ పూలను మరిగించిన తేనీరు జలుబుకి మంచి మందు. కొన్ని ప్రాంతాల్లో ఈ పూలను సెనగపిండిలో ముంచి పకోడీల్లా వేస్తారు, కూరలూ చేస్తారు. మునగ పూలలో తేనె ఎక్కువ. దాంతో ఇవి తేనెటీగల్ని ఆకర్షించి, తేనె ఉత్పత్తికీ తోడ్పడతాయి.

**విత్తనంతో నీటిశుద్ధి..!** విరగ్గాసిన కాయలు ఎండిపోయాయా... ఫరవాలేదు, ఆ విత్తనాలు మొలకెత్తుతాయి. విటమిన్–సి పుష్కలంగా ఉండే వీటిని వేయించి పల్లీల్లా తినొచ్చు. నూనె తీయొచ్చు. దీన్ని వంటనూనెగానూ సౌందర్యసాధనంగానూ ల్యూబ్రికెంట్‌గానూ వాడుతుంటారు. రక్షిత నీటి పథకాలు కరవైన ప్రాంతాలకు మునగ విత్తనాలే నీటిశుద్ధి పరికరాలు. కఠిన జలాల్ని సైతం ఈ గింజలు ఉప్పు లేకుండా తేటగా మారుస్తాయి. సూడాన్, ఇండొనేషియా వాసులు ఆ కారణంతోనే విత్తనాలను ప్రత్యేకంగా సేకరించి, ఆ గింజల్ని పొడిలా చేసి, కప్పు నీళ్లలో కలిపి, వడగడతారు. ఇప్పుడు ఈ నీళ్లను బిందెలోని నీళ్లలో కలిపి, ఓ ఐదు నిమిషాలు గరిటెతో కలుపుతారు. తరవాత ఓ గంటసేపు కదపకుండా ఉంచితే మలినాలన్నీ కింద పేరుకుని పైనున్న నీరంతా తేటగా అవుతుంది. వీటిని విడిగా పాత్రలో పోసుకుని తాగుతారు. శాస్త్రీయంగా చెప్పాలంటే ఈ పొడి కలిపిన ద్రవాన్ని నీటిలో కలపగానే అది పాలీ ఎలక్ట్రోలైట్‌గా పనిచేసి నీటిలోని మలినాలను అయాన్లుగా మార్చడం ద్వారా వాటిని ఆకర్షించి కింద పేరుకునేలా చేస్తుంది.ఇంకా... ఇంకా...! మునగాకు మనుషులకే కాదు, పశువులకీ బలవర్థకమైనదే. పశువుల మేతగానూ పంటలకు ఎరువుగానూ వాడతారు. చెట్టు కాండం నుంచి వచ్చే గుజ్జుని కాగితం తయారీకి వాడతారు. ఆగ్రో ఫారెస్ట్రీకి మునగ చక్కగా సరిపోతుంది. ఈ మొక్కల్ని కంచె చుట్టూ పెంచవచ్చు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో దీన్ని పెంచుతున్నా మునగ పంటలో మనదేశమే ఫస్ట్. ఏటా 13 లక్షల టన్నుల కాయల్ని పండిస్తున్నాం. రాష్ట్రాలకొస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మునగ ఉత్పత్తుల విలువ ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.27వేల కోట్లు. వాటిల్లో 80 శాతం మనవే. కాయలతోబాటు పొడినీ ఎగుమతి చేస్తున్నాం. కాయల్ని శీతలీకరించి చక్కెరపాకంలో వేసి ఎగుమతి చేస్తారు. మునగలో రకాలనేకం. కుండీల్లో కాసే హైబ్రిడ్ రకాలూ ఉన్నాయి. జాఫ్నా రకం కాయలు 60 నుంచి 120 సెం.మీ. వరకూ కాస్తే, ఆరునెలలకే పూతొచ్చి, కాయలు కాసే కెఎం–1, పీకేఎం–1, పీకెఎం–2, పీఏవీఎం రకాలూ వస్తున్నాయి. నేలతీరు, వాతావరణాన్ని బట్టి ఆయా రకాలని ఎంపికచేసుకుని ఈ చెట్లను పెంచి ఎకరాకి కనీసం లక్ష రూపాయల లాభాన్ని పొందుతున్నారు రైతులు. వ్యవసాయపరంగానే కాదు, ఇంటి అవసరాలకోసం పెరట్లోనో లేదంటే కుండీల్లోనో మునగను పెంచితే, రోజూ ఓ గుప్పెడు తాజా ఆకుల్ని కూరల్లో వేస్తే మీ ఆహారంలో సూపర్‌ఫుడ్ చేరినట్లే, మీకు డాక్టరుతో పనిలేనట్లే..!



# అణచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రమవుతుంది

## ● గువ్వల దిన్నె జంబయ్య మాదిగ

**జోగులాంబ,మార్చ్09:**ఎం ఆర్ పి ఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి.ఎస్సీ వర్గీకరణకు చట్టభద్ధత రాకముందే గ్రూప్ –1,గ్రూప్ –2,గ్రూప్ ఆఫీసర్స్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య.దీనిద్వారా మాదిగలు మరియు ఉపకులాలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుంది.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయ కుండా ఉద్యోగ నియామకాలకు సిద్ధపడటం చేపట్టడం దారు ణం. ఉద్యోగానియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలి. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన తరువాతనే అన్నిరకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ

**కరీంనగర్,మార్చ్09:** కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ ఆదివారంనాడు భాద్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న ఆయన నూతన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు. బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు విచ్చేసిన గౌస్ ఆలం ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా ఉన్న అభిషేక్ మొహంతి ఐపీఎస్ ను పూల మొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ లోని నేరాలు , శాంతి భద్రతల గురించి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేరాల నియంత్రణ పై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడటం, రోడ్డు భద్రత, ఉల్లంఘనల నివారణ, పట్టణ పోలీసింగ్‌పై దృష్టి సారించడం, పౌర–ఆధారిత పోలీసింగ్ సేవలు , ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కృషి చేస్తామన్నారు. పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు. కమిషనరేటులోని పోలీసు అధికారుల మరియు సిబ్బంది సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ కమిషనరేట్ లోని ఏసీపీ లు , ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వేసవిలో మంచి ఎద్దడి నివారించాలి..

## ● మిషన్ భగీరథ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం



**మానకొండూర్,మార్చ్09:** వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ఎల్ఎండి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మిషన్ భగీరథ అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాల్సిం దిగా అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు, శుద్ధి కేంద్రాల నిర్వహణ, నీటి సరఫరా సమస్యలు, గ్రామాల్లో తాగునీటి అవసరాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజనీర్ కె రాములు, కార్యనిర్వక ఇంజనీర్లు రామ్ కుమార్, ఎఈఈలు ఏ మౌనిక, కే అనిల్ కుమార్ ఈ రాజకుమార్ ఎస్ చందు, డిఈఈ వసీద్దిన్ హైమద్,డీఈఈ జి ప్రసాద్ కుమార్,ఎఈలు ఎం విలాస్ ఎం కార్తీక్ తోపాటు సంబంధిత విభాగాల ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు: నారా లోకేష్

**అమరావతి:** ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కొత్త ఒరవడిని సృష్టించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎక్స్ వేదికగా కోటం రెడ్డిని అభినందించారు. ఒకేరోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించారని కోటంరెడ్డిని ప్రసంసించారు. దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టమని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన డానికి ఇదొక ఉదాహరణ అని నారా లోకేష్ స్పష్టం చేశారు.



## రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిది: ఆనం రామనారాయణరెడ్డి

**అమరావతి:** ఎపి ఆర్థిక వ్యస్థను భ్రష్టు పట్టించారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ఎపి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కు రాజ్యాంగంపై గౌరవం లేదన్నారు. జగన్ పత్రికా సమావేశాలు పెట్టి అడిగితే.. చట్ట సభల్లో జవాబు చెప్పమనడం హాస్యాస్పదంగా ఉందని ఆనం తెలిపారు. వైసిపికి రాజకీయ పార్టీగా కొనసాగే హక్కు లేదని, రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిదని చెప్పారు. “అసెంబ్లీ అంటే కనీస గౌరవం లేదా?” అని ప్రశ్నించారు. “జవాబు చెప్పలేక అసెంబ్లీకి రాకుండా పారిపోయిన, జగన్ ఇంట్లో కూర్చోని ప్రశ్నిస్తే .. మేము జవాబు చెప్పాలా?”అని మంత్రి రామనారాయణరెడ్డి ధ్వజమెత్తారు.

## వన్ క్లాస్- వన్ టీచర్ విధానం తీసుకురాబోతున్నాం: మంత్రి నిమ్మల



**అమరావతి:** గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఎపి మంత్రి నిమ్మల విమర్శించారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిఎస్సి అభ్యర్థులకు రూ. 8 లక్షల విలువైన మెటీరియల్ మంత్రి నిమ్మల అందజేశారు. తదుపరి మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. తొలిసారి టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటించబోతున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. వన్ క్లాస్- వన్ టీచర్ విధానం తీసుకురాబోతున్నామని వెల్లడించారు. దీంతో పాటు తమ పాలన మెచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

## ఏపీలో హౌరా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన రైలు ప్రమాదం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో హౌరా ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. గూడురు రైల్వే జంక్షన్ పరిధిలోని తిరుపతి జిల్లా అడవయ్యకాలనీ ప్రాంతంలో రైలు పట్టాలు విరిగిన విషయం గమనించిన స్థానికులు రెడ్ క్లాత్‌ద్వారా లోకోపైలట్ ను అప్రమత్తం చేశారు. దీంతో గమనించిన లోకోపైలట్ రైలును నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది.



## వైభవంగా అనాధ అమ్మాయి పెళ్లి...

- పెళ్లి పెద్దగా జిల్లా కలెక్టర్... ● ఆత్మ బంధువుగా ఎమ్మెల్యే కవ్వంపల్లి.
- బంధువులుగా అధికార గణం.








**కరీంనగర్ జిల్లా,మార్చ్08:** ఓ అనాథ అమ్మాయికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగమే బంధువులయ్యారు. కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన అనాథ అమ్మాయి మౌనిక- సాయి తేజల పెళ్లికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ ఆత్మబంధువుగా, అధికారులే బంధువులుగామారి అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. తనకు ఎవరూ లేరనేఆలోచన రాకుండా... నీ కోసం మేమంతా ఉన్నామంటూతన వెంట నిలిచి ఆ అమ్మాయి ముఖంలో సంతోషం నింపారు.అమ్మానాన్నలు కన్యాదానం చేయాల్సిన ఈ పెళ్లికి సాక్షాత్తు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిపెళ్లి పెద్దగా వ్యవహరిస్తూ ఆ తంతు నిర్వహించారు. అంతేకాకుండా మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సొంత ఖర్చులతో పెళ్లి భోజనాలు సమకూర్చారు. అంతేకాకుండా పెళ్లికి హాజరై నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించారు. అలాగే నూతన వస్త్రాలు సమర్పించారు. అలాగే ఎంతోమంది అధికారులు ప్రజా ప్రతినిధులు తమ సొంత ఇంట్లో జరిగిన పెళ్లిగా భావిస్తూ ఆశీస్సులతోపాటు కానుకలు సమర్పించుకున్నారు.ఈ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యల కోసం రోజుకు 18 గంటలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుంది
- చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి



**చిట్యాల, మార్చి 9:** చిట్యాల మండలంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరము గడిచినది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలను అన్నింటిని అమలుపరుస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోతున్నాడు. అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజల సమస్యల పట్ల రోజు 18 గంటలు శ్రమిస్తూ ప్రజల సమస్యలను తీరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నారు . అందులో భాగంగానే రైతుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఈ నియోజకవర్గంలో గత సర్కారు 124 చెరువులు తెగిపోతే కనీసం తట్టెడు మట్టి పోయని టిఆర్ఎస్ పాలకులు ఈ నియోజకవర్గంలో రైతులు మొత్తం చెరువులకు నీళ్లు రాక నిలువ ఉండక క్రాఫ్ హాలిడే ప్రకటించుకొని ఉన్నటువంటి దుస్థితి ఎమ్మెల్యే గెలిచిన వెంటనే అట్టి చెరువులను యుద్ధ ప్రాతిపదికన సీఎం గారిని ఒప్పించి నిధులను తీసుకువచ్చి చెరువులు అన్నింటిని మరమ్మత్తు చేయించి ఈ ఖరీఫ్ సీజన్లో చెరువులు అన్ని కళకళలాడే విధంగా అన్ని చెరువుల కింద వరి ధాన్యం పండించినటువంటి పరిస్థితి అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం 24 గంటల కరెంటు 200 యూనిట్లు గృహఉపకరణాలకు ఫ్రీ , రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అందిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండలంలోని జూకల్ గ్రామంలో టిఆర్ఎస్ వాళ్లు కండువాలు వేసుకొని ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యే గారు రైతుల పట్ల శ్రద్ధ కనపరచలేనంటున్నారు . చెరువుల మరమ్మతు మీ కళ్ళకు కనబడతలేదా అదే గ్రామంలో బీరవోలు మాటు కోర్టులో కేసు ఉండగా దానిని కాంప్రమైజ్ చేసి దానికోసం మరమ్మతు కోసం రెండు నుంచి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించి, ఆ బీరువోలు మాటను రిపేర్ చేయిస్తే ఐదు నుంచి 600 ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి ఉన్నది. గతంలో మీ ప్రభుత్వం పట్టించుకోలేదు దాని గురించి మాట్లాడిన దాఖలాలు ఈ నియోజకవర్గంలో రైతుల కోసం అనేక కార్యక్రమాలు తీసుకువస్తున్న నాయకుడు ఎమ్మెల్యే గండ్ర సత్తన్న వందల కోట్ల రూపాయలు నియోజకవర్గానికి తీసుకొొచ్చి అభివృద్ధి చేసిన ఘనత గండ్ర సత్తన్నకు దక్కింది మీ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూములు లేవు దళితులకు మూడెకరాల భూమి లేదు పది సంవత్సరాల మీ పరి పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని దుస్థితి మీ పార్టీ ఉనికి కోసం చిల్లరగా ప్రెస్ మీట్ లు పెట్టి ఎమ్మెల్యేను విమర్శించడం తగదు అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారు పేద ప్రజల కోసం రైతుల కోసం మహిళల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మీ ఆరోపణలను స్వీకరించే పరిస్థితిలో లేరు ఇచ్చిన మాట నిలబెట్టుకుని నిత్యం ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభిమానించి ప్రజలు ఎవరు కష్టపడి ప్రజల కోసం పని చేస్తున్నా రో వారిని రాబోయే ఎన్నికల్లో సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎంపీపీ జడ్పిటిసిలుగా గెలిపిస్తారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు అయిపోయిన తర్వాత టిఆర్ఎస్ మీ పార్టీ కనుమరుగవుడు కాయం అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , మండల ప్రధాన కార్యదర్శి కొమురయ్య, మండల ఉపాధ్యక్షులు దొంతి రాంరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి, నాయకులు పోలోజు సంతోష్ , జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్య నరేందర్, నాయకులు కావటి మల్లయ్య, చిలుముల రాజమౌళి రాజేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్

- సిపికి పోలీసు అధికారుల ఘనంగా వీడ్కోలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ





**హనుమకొండ, మార్చి 9:** వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్‌ని, ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ పై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ర%ఝ%తో పాటు, సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, బదిలీపై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ర%ఝ%తో పాటు డిసిపి రవీందర్‌లను పుష్పాగుచ్చాలు అందజేసి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ర%ఝ% మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం వుందని, ఒఎస్డీగాను, ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్‌గా కుడా వరంగల్‌లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని. నేరస్థులను పట్టుకోవడం వరంగల్ పోలీసులు దిట్టయని, ఎలాంటి పని అయిన దానిని విజయవంతంగా పూర్తి చేయడంలో వరంగల్ పోలీసుల ప్రత్యేకతని, రాణిరుద్రమ దేవి పాలించిన ఈ నెలపై పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్‌జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని, ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో చెయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు. పూల వాహనంలో అంబర్ కిషోర్ ర%ఝ%కు ఘనంగా వీడ్కోలు బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమర్, ఏఎస్పీ చ్కైతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు, ఏసిపిలు,ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్, పరిపాలన విభాగం సిబ్బంది పాల్గోన్నారు.

## ఆన్లైన్ మోసాల నుంచి అప్రమత్తంగా ఉండాలంటూ పోలీసుల భోధన





**ముంబై మార్చి 9 :** ముంబై తూర్పు సాంతక్రుజ్ లోని నవ భారత్ సేవా సంఘంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా 114వ దినోత్సవ వేడుకల్ని మహిళా అధ్యక్షులు మీనా తొర్లికొండ, సలహాదారు జేమ్స్ దేవా, అధ్యక్షులు సాగర్ మేడి, కార్యదర్శి సదానంద్ సుంకరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభకు విచ్చేసిన మహిళలకు స్నాక్స్, లేడీస్ పర్స్, ఫ్లవర్స్, ప్రత్యేక “ఉమన్స్ డే కేక్” తదితర సామాగ్రి భారతీ సుంకరి స్పాన్సర్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి “నిర్భయ్ బృందం” కు చెందిన పోలీస్ అధికారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మహిళా పి.ఎస్.ఐ పగారే మేడం మాట్లాడుతూ అందరికి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెల్పారు. ఈమధ్య సమాజంలో జరగుతున్న ఆన్లైన్ మోసాల గురించి వివరిస్తూ వాటి నుంచి అప్రమత్తంగా ఉండాలంటూ పలు మంచి ఉపాయాలు ప్రజలకు సూచించారు. చివర్లో సంఘం కోశాధికారి ప్రవీణ్ జంగం హాజరైన వారందరికీ ధన్యవాదాలు తెల్పారు. అదే తరహాలో సాంతక్రూజ్ లోని అగ్నిజ్వాల చర్చిలో మహిళా దినోత్సవ సంబురాలు జరిపారు. చర్చి ఆత్మీయురాలైన భారతీ సుంకరి ద్వారా మహిళలందరికీ పుష్పగుచ్చాం, చేతి పర్స్ పంపిణీ జరిగింది. పాస్టర్ ప్రభుదాస్ సుంకరి ప్రత్యేక వందనాలు తెల్పారు. ఇందులో సండే స్కూల్ టీచర్ మరియా కెవ్డా, సప్నా బొజ్జా, సుఖద సుంకరి, ప్రియా మానె, మంగళ్ సూర్యవంశీ, సుజాత పిల్గిరి, సాటెక్కా తదితర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్కై చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళ దినోత్సవం

**ముంబై మార్చి 9 :** 114వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్కై ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో “సన్మాన్ స్త్రీ శక్తిచా” (మహిళ శక్తికి సన్మానం) పేరున ముంబై సాయిన్లోని కొకరిఅగర్లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేడు ప్రపంచమంతటా మహిళ లోకం తాము సాధించిన సామాజిక సాంస్కృతిక విద్యాపరమైన అభివృద్ధిని నెమరు వేసుకునే సమయం. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదుగలనే తపన ఉంటుంది. దానికి పురుషులు అన్ని అంగుళాల్లో సహకారం అందిస్తున్నారన్నది విధితమే. ఈ కార్యక్రమంలో భారత దేశ ఆదర్శ వీర మహిళామణులైన రాజమాత జిజావు, సావిత్రిమాయి పూలే, అయిల్యమాయి హెూల్కర్ లను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం హాజరైన స్త్రీలకు అథితులచే బహుమానాలు, ప్రశస్తి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ట్రస్ట్ అధ్యక్షుడు సుశీల్‌కుమార్ సుంకి, కార్యదర్శి రాజేంద్రప్రసాద్ కొండా, కోశాధికారి ఆదర్ష్ సుంకి, ఉదయ్ శ్రీపతి లతోపాటు శ్రద్ధా గోలే, జన నెల్గే, రేవతి భువడ్, కుసుం జాదవ్, జమ్ను మలింగ్, గీత షేలార్, రజనీ గుండాల, రాజేశ్రీ సుంకి తదితర్లు ఉన్నారు. ఇందులో అన్ని భాషల స్త్రీలు మంచి సంఖ్యలో హాజరై ఉత్సవంగా పాల్గొన్నారు.



# ఏపీలో ఎండలకు తోడు వడగాల్పులు ఈ జిల్లాల్లో భీతావహం



**అమరావతి:** ఏపీలో ఎండల తీవ్రత అనూహ్యంగా పెరుగుతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ఫలితంగా ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. ముమ్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. ఇదే తరహా వాతావరణం మరి కొన్నిరోజుల పాటు కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తోన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ పగటి ఉష్ణోగ్రత భారీగా నమోదవుతుందని, వడగాల్పులు వీస్తాయని స్పష్టం చేస్తోన్నారు. పెరుగుతున్న ఎండలకు వడగాల్పులు తోడు కానున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత నమోదవుతోంది. అనేక మండలాలు వడగాల్పుల బారిన పడుతున్నాయి. ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. మధ్యాహ్నానికి ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది. మార్చి నెల మొత్తం కూడా ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో ఎండ ప్రభావం ఎక్కవగా ఉంటుంది. చిత్తూరు, అన్నమయ్య రాయచోటి, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఏపీ ఎస్డీఎంఏ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు ఎండలో బయటకి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

# శ్రీవారి భక్తులకు అలర్ట్ తిరుమలలో ఈకేవైసీ తప్పనిసరి?

**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 67,127 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 22,910 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.47 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తొమ్మిది కంపార్ట్‌మెంటల్లో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ రియల్ క్యారెక్టర్‌పై రేణు దేశాయ్ షాకింగ్ కామెంట్స్‌కాగా– టీటీడీ అధికారులు త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయనున్నారు. 300 రూపాయల ప్రత్యేక దర్శనం, వివిధ రకాల ఆర్జిత సేవలు సహా అన్ని రకాల టికెట్లు/టోకెన్ల జారీ, తిరుపతి, తిరుమలల్లో ఉండే వసతి భవన సముదాయాల్లో గదుల బుకింగ్‌లో ఈకేవైసీ, ఆధార్ అథెంటికేషన్ వ్యవస్థ అమలులోకి రానుంది. దీనికి కారణాలు లేకపోలేదు. టికెట్ల బుకింగ్‌లో దళారుల జోక్యాన్ని నివారించడానికి టీటీడీ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈకేవైసీ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి అవసరమైన గెజిట్ నోటిఫికేషన్‌ను రెవెన్యూ (దేవాదాయం) శాఖ కార్యదర్శి వినయ్ చంద్ జారీ చేశారు.




ఆధార్ అథెంటికేషన్, ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలంటూ టీటీడీ కొత్త పాలక మండలి తన తొలి సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అంతకంటే ముందే– ఆధార్ అథెంటికేషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ టీటీడీ కార్యనిర్వహణాధికారి.. రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దీన్ని ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. ఇప్పుడు తాజాగా కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్ మంత్రిత్వ శాఖ అనుమతులను ఇచ్చింది. ఆధార్ అథెంటికేషన్, ఈకేవైసీ అమలు విధానం కేంద్రం పరిధిలో ఉన్నందున ఈ అనుమతులను తీసుకోవడం తప్పనిసరి అయిందని టీటీడీ అధికారులు చెబుతున్నారు. ఆధార్ అథెంటికేషన్, ఈకేవైసీ అమలు వల్ల టికెట్ల బుకింగ్‌లో మరింత పారదర్శకత ఏర్పడుతుందని, టికెట్/టోకెన్ తీసుకున్న వాళ్లకు బదులుగా వేరొకరు దర్శనాలకు రావడం, వాళ్ల పేర్ల మీద గదులను బుక్ చేయడం వంటి లోపాలను సరిచేయ వచ్చని అంటున్నారు. శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు స్వయంగా టోకెన్లు/టికెట్లను తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేస్తోన్నారు.

# నితీష్‌కు ఎన్నికల ఆఫర్‌పై తేజస్వి ఎంతమాట అన్నారంటే..?

**బీహార్ :** ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తిరిగి చెలిమికి ఆర్జేడీ మంతనాలు సాగిస్తోందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆర్జేడీ నేత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఆదివారంనాడు ఘాటు సమాధానం ఇచ్చారు.
నితీష్‌కు ఎన్నికల ఆఫర్‌పై తేజస్వి ఎంతమాట అన్నారంటే..?పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీల మధ్య రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తిరిగి చెలిమికి ఆర్జేడీ మంతనాలు సాగిస్తోందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆర్జేడీ నేత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఆదివారంనాడు ఘాటు సమాధానం ఇచ్చారు. "ఇలాంటి ఐడియాలు మీకు ఎవరిస్తారు? ఆయనను మేము ఎందుకు ఆహ్వానించాలి? అలాంటి ఆఫర్



ఏమీ లేదు. డోంట్ టాక్ నాన్సెన్స్" అని మండిపడ్డారు. తనకు, లాలూజీకి తప్పితే ఇతరులెవ్వరికీ ఆఫర్ ఇచ్చే అథారిటీ లేదనీ, అలాంటి ఆఫర్ ఏదీ తమ వద్ద లేనేలేదని స్పష్టం చేశారు. రాజకీయ కూటములు తరచు మారే అలవాటు నితీష్ కుమార్‌కు ఉంది. ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో ఉన్న ఆయన ఎన్నికలకు ముందు కానీ, ఆ తర్వాత కానీ ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ యాదవ్‌కు ఒకప్పుడు ప్రత్యర్థిగా ఉన్న నితీష్ 2015 రాష్ట్ర ఎన్నికల్లో ఆర్జేడీతో పొత్తుపెట్టుకుని విజయం సాధించారు. ఎన్నికలైన రెండేళ్ల తర్వాత ఆర్జేడీతో తెగతెంపులు చేరుకుని తిరిగి బీజేపీతో చేతులు కలిపి సీఎం అయ్యారు. 2020 ఎన్నికల్లో జేడీయూ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఆ తర్వాత మళ్లీ రెండేళ్ల తర్వాత ఆర్జేడీ కూటమితో చెలిమిచేశారు. 2024లో లోక్‌సభ ఎన్నికలకు ముందు చివరిసారిగా నితీష్ ఎన్డీయేలో చేరారు. కౌంటర్..ఎన్‌కౌంటర్‌కాగా, గత కొద్ది రోజులుగా నితీష్ కుమార్, తేజస్వి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంటోంది. లాలూ ప్రసాద్‌ను తానే ముఖ్యమంత్రిని చేశానని నితీష్ ఇటీవల అసెంబ్లీలో తేజస్విపై విరుచుకుపడ్డారు. లాలూ సొంత కులస్థులే (యాదవులు) వ్యతిరేకించినా తాను మాత్రం లాలూను సపోర్ట్ చేశానని చెప్పారు. ఇందుకు తేజస్వి ఘాటు రిప్లయ్ ఇచ్చారు. ఆర్జేడీ సపోర్ట్‌తోనే నితీష్ రెండుసార్లు సీఎం అయ్యారని, ఆయన పార్టీని కాపాడింది కూడా తామేనని చెప్పారు. నితీష్ కంటే ముందే లాలూ ప్రసాద్ రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేసారు.

# ఖాళీ అయ్యే 5 ఎమ్మెల్సీ స్థానాలకు సిట్టింగులకు నో ఛాన్స్



**అమరావతి:** ఖాళీ అయ్యే ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన ఎన్నికల వేడి ఇప్పటికే ఏపీ రాజకీయాల్లో హీట్ రేపుతోంది. అయితే.. తాజాగా దీనికి సంబంధించిన ఒక ఆసక్తికర అంశంపై చర్చ నడుస్తోంది. దీని సారాంశం ఏమంటే.. ఇప్పుడు ఖాళీ అయ్యే ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో సిట్టింగులకు సీటు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా లేరన్న మాట బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా వ్యవహరిస్తున్న వారిలో యనమల రామక్రిష్ణుడు.. అశోక బాబు.. బీటీ నాయుడు.. దువ్వారపు రామారావుల పదవీ కాలం ఈ నెలాఖరుకు పూర్తి కానుండగా.. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన జంగా క్రిష్ణమూర్తి గతంలోనే రాజీనామా చేయటం తెలిసిందే. తాజాగా ఐదు ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావటం.. నామినేషన్ల కార్యక్రమం షురూ అయ్యింది. శనివారం కూటమి అభ్యర్థిగా ప్రముఖ సినీ నటుడు నాగబాబు నామినేషన్లు దాఖలు చేయటం తెలిసిందే. మిగిలిన నాలుగు స్థానాల సంగతేంటి? అందులో అధికార టీడీపీకి దక్కేస్థానాలు ఎన్ని? అభ్యర్థులు ఎవరు? అన్నది చర్చ. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఒక స్థానాన్ని బీజేపీకి కేటాయిస్తారని చెబుతున్నారు. అదే జరిగితే మిగిలేది మూడు స్థానాలే. కానీ.. బీజేపీ ఫోకస్ మొత్తం రాజ్యసభ స్థానాల మీదనే తప్పించి ఎమ్మెల్సీల మీద వారి ఫోకస్ లేదంటున్నారు. దీంతో.. మిగిలిన నాలుగు స్థానాలు టీడీపీకే వెళ్లనున్నట్లుగా చెబుతున్నారు. మరి.. అభ్యర్థులుగా ఎవరెవరు బరిలో నిలుస్తారు? అన్నదిప్పుడు చర్చగా మారింది. ప్రసన్త్రతం సిట్టింగులుగా ఉన్న నలుగురికి అవకాశంలభించదన్న మాట బలంగా వినిపిస్తోంది. అత్యంత సీనియర్ అయిన యనమల రామక్రిష్ణుడ్ని ఈసారి రెన్యువల్ అవకాశం దాదాపు లేదని స్పష్టం చేస్తున్నారు. యువ నాయకత్వాన్ని పెంచటంతో పాటు.. వారికి పదవుల్ని కేటాయించటం ద్వారా కొత్త రక్తాన్ని నింపాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. సీనియర్లకు ఇప్పటికే పలుమార్లు అవకాశాలు కల్పించిన నేపథ్యంలో.. ఇప్పటికి వారికే పదవులు కేటాయిస్తే.. యువతరానికి అవకాశం లభించేది ఎప్పుడూ అనేది ప్రశ్నగా మారింది. నిజానికి ఈ ప్రశ్న గతంలోనూ ఉన్నా పార్టీ సీరియస్ గా తీసుకోలేదు. విపక్ష హోదాలో గడిచిన ఐదేళ్ల అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని పార్టీకి కొత్త రక్తం అవసరాన్ని గుర్తించినట్లుగా తెలుస్తోంది.
ముగ్గురు సీనియర్లను పక్కన పెట్టటం ఓకే అనుకున్నా.. వైసీపీ నుంచి వచ్చిన జంగాను సైతం పక్కను పెట్టేసే అంశంపై హాట్ చర్చ నడుస్తోంది. అయితే.. అభ్యర్థుల ప్రకటన తర్వాతే.. పార్టీ ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందన్న దానిపై మరింత క్లారిటీ వచ్చే వీలుందని చెప్పక తప్పదు.

# కేంద్రీయ విద్యాలయాల్లో సీటు దక్కాలంటే అర్హతలు, మార్గదర్శకాలు

**హైదరాబాద్ :** కేంద్రీయ విద్యాలయాల్లో సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ అయింది. 2025–26 విద్యా సంవత్స రానికి సంబంధించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అర్హతలు.. దరఖాస్తు విధానం గురించి స్పష్టత ఇచ్చింది. 11వ తరగతి వరకు ప్రవేశాలు కల్పించనుండగా ఒకటో తరగతిలో ప్రవేశాలకు మాత్రమే ఆన్?లైన్?లో దరఖాస్తు అవకాశం కల్పించింది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయా లకు వెళ్లి నేరుగా దరఖా స్తులు సమర్పించాలి. విద్యార్థుల వయో పరిమితి పైన నోటి ఫికేషన్ లో స్పష్టత ఇచ్చారు. తాజా నోటిఫికేషన్‌కేంద్రీయ విద్యాలయాల్లో 2025–26 అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకటో తరగతిలో చేరేందుకు మార్చి 31వ తేదీ నాటికి ఆరు నుంచి 8 ఏళ్ల మధ్యలో వయసు ఉన్న విద్యార్థులు అర్హులుగా పేర్కొన్నారు. జనన, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. దరఖాస్తులను పరిశీలించి, లాటరీలో ఎంపికైన విద్యార్థుల వివ రాలను విద్యాలయం సంఘటన్ నేరుగా ఆయా కేవీఎస్?లకు అందజేస్తుంది. మిగిలిన తరగతుల్లో ప్రవేశాలకు విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు సమ ర్పించాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు




లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయించనున్నారు. తొలి జాబితా ఈనెల 25న, రెండో జాబితా ఏప్రిల్?2న, మూడో జాబితా ఏప్రిల్?7న ఉంటుంది. వీరికి ప్రాధాన్యతఇక, అడ్మిషన్లలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల పిల్లలకు ద్వితీయ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు తృతీయ ప్రాధాన్యం కల్పిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల చిన్నారులకు నాలుగో ప్రాధాన్యం ఉంటుంది. విద్యాహక్కు చట్టం కింద 10 సీట్లు పాఠశాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలోని వారు అర్హులుగా పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు రిజర్వేషన్ ఎస్సీ 15 శాతం, ఎస్టీ 7.5 శాతం, ఓబీసీ 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం ఉంటుంది. ఎంపిక ఇలారెండో తరగతిలో ప్రవేశానికి 7–9 ఏళ్లు, 3, 4వ తరగతుల విద్యార్థులకు 8–10ఏళ్ల వయస్సు, 5వ తరగతికి 9–11, ఆరుకు 10–12గా వెల్లడించారు. అదే విధంగా 7వ తరగతికి 11–13, 8వ తరగతికి 12–14, 9వ తరగతికి 13–15, 10వ తరగతికి 14–16 ఏళ్ల మధ్య ఉండాలని నోటిఫికేషన్ లో స్పష్టం చేసారు. రిజర్వుడ్ కేటగిరీ విద్యార్థులకు వయోపరిమితిలో సడలింపు ఇస్తా రు. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రతి తరగతికి రెండు సెక్షన్లు, ప్రతి సెక్షన్‌కు 40 సీట్ల చొప్పున 80 మందికి ప్రవేశం ఉంటు ందని వివరించారు. ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేయనుండగా 2నుంచి 8వ తంˇగతి వర కు ప్రాధాన్యతల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

# ఇక కన్ఫామ్ టికెట్ ఉంటేనే రైల్వే కీలక నిర్ణయం



**ఢిల్లీ:** రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యల పైన ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. ఢిల్లీలో జరిగిన తొక్కిసలాట.. పలువురు ప్రాణాలు కోల్పోవ టంతో తక్షణ చర్యల పైన రైల్వే శాఖ ఫోకస్ చేసింది. మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష చేసారు. అందులో భాగంగా రైల్వే స్టేషన్లలో ప్రధాన రైళ్లు వచ్చే వేళ.. అధికంగా రద్దీగా ఉండే స్టేషన్లు గా దేశ వ్యాప్తంగా గుర్తించిన 60 స్టేషన్లలో ఒక ప్లాట్ ఫాం పైకి అనుమతించే విషయంలో నిర్ణయం తీసుకున్నారు.
కన్ఫామ్ టికెట్ ఉంటేనేఇకపై కన్ఫామ్ టికెట్ ఉన్న ప్రయాణికులను మాత్రమే ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించనున్నారు. దేశంలో అతిపెద్దవైన 60 రైల్వే స్టేషన్లలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. స్టేషన్లలో రద్దీని తగ్గించడంతో పాటు ప్రయాణికుల భద్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణీకులను సాగన ంపేం దుకు కోసం బంధువులు, మిత్రులు ప్రధాన స్టేషన్లలో పెద్ద సం ఖ్యలో వస్తున్న విషయాన్ని రైల్వే అధికారులు వివరించారు. దీని కారణం గా అసలైన ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయనే అంశం పైన ఈ సమీక్ష లో చర్చ జరిగింది. దీంతో, ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ స్టేషన్లలో అమలుదేశ వ్యాప్తంగా రద్దీ ఎక్కువగా ఉండే 60 ప్రధాన రైల్వే స్టేషన్లలో ఈ విధానం ముందుగా అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. ఢిల్లీ, ముంబాయి, చెన్నై, బెంగళూరు సిటీ, ఛత్రపతి రైల్వే స్టేషన్ తో పాటుగా పలు ముఖ్యమైన జంక్షన్లు అందులో ఉన్నాయి. ప్లాట్ ఫాం మీదకు ప్రయాణీకులను మాత్రమే అమలు చేయనున్నారు. ఇక, వారితో వచ్చే వారికి ప్లాట్ ఫాం మీదకు అనుమతించరు. స్టేషన్ ప్రాంగణంలోనే వారికి వీడ్కోలు పలకాల్సి ఉంటుంది. తొలి విడతలో ఈ 60 స్టేషన్లలో అమలు ప్రక్రియ పరిశీలించిన తరువాత విడతల వారీ గా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది. కీలక నిర్ణయాలుఇదే సమీక్షలో మరి కొన్న కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎంపిక చేసిన స్టేషన్లలో ప్లాట్ ఫాంల పైన రద్దీని పర్యవేక్షించి.. నియంత్రించేందుకు సీసీ కెమే రాలతో పాటుగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్లాట్ ఫాం ల పైన సమ న్వయం కోసం స్టేషన్లలో పని చేసే రైల్వే సిబ్బందిని అదనంగా నియమించనున్నారు. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి తీసు కురావాలని డిసైడ్ అయ్యారు. దీంతో, ఇక ఈ 60 రైల్వే స్టేష న్లలో కన్ఫర్మ్ టికెట్ ఉంటేనే ప్లాట్ ఫాం పైకి ఎంట్రీ దక్కనుంది.

# అమరావతికి మరో మణిహారం

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రాజధాని పనులు ఈ నెల 15 లోగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే టెండర్లను పిలి చింది. దాదాపు రూ 40 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభిస్తోంది. కేంద్రం ఇప్పటికే అమరావతి ప్రత్యేక రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. ఇప్పుడు అమరావతితో పాటుగా శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు దిశగా కసరత్తు మొదలైంది. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలురాజధాని అమరావతి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెండు గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఒకటి అమరావతిలో.. మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటుచేయాలని ఆలోచన చేస్తోంది. ఇందు కోసం ప్రీ–ఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్లను ఆహ్వానించింది. ఆన్‌లైన్‌లో టెండర్ల దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చింది. ఈ నెల 24న సాంకేతిక బిడ్‌లు, 27న ఫైనాన్షియల్ బిడ్‌లు తెరవనుంది. అమరావతి అంతర్జా తీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థే సూచించా లని నిబంధనల్లో పేర్కొంది. ఏ విధానంలో వెళ్లాలిశ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ఏపీఏడీసీ వివరించింది. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను రెడీ



చేయాలని తెలిపింది. ఒక్కో విమానాశ్రయ నిర్మాణానికి అయ్యే ఖర్చు ఎంత.. ఎన్ని దశల్లో వీటిని చేపట్టాలనేది సూచించాలని స్పష్టం చేసింది. అదే విధంగా ప్రభుత్వ – ప్రైవేట్ భాగస్వామ్యం, జాయింట్ వెంచర్ వంటి విధానాల్లో దేనిని అనుసరిస్తే ప్రయోజనం ఉంటుందో సూచించాలని పేర్కొంది. ఈ రెండు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ..అంచనాలను సిద్ధం చేయాలని సూచించింది. మాస్టర్ ప్లాన్విమానాశ్రయాలకు రాష్ట్రంలో భవిష్యత్ లో ఉండే డిమాండ్.. ఏయిర్ ట్రాఫిక్ వృద్ధి ఎలా ఉంటుం దనే అంశాలనూ శోధించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం నుంచి అందించాల్సిన ప్రోత్సాహ కాల పైన సూచనలు చేయాలని నిర్దేశించింది. విమానాశ్రయాలకు చేరుకునేందుకు అభివృద్ధి చేయా ల్సిన రవాణా మార్గాలపైనా కన్సల్టెన్సీ సంస్థలు రిపోర్ట్ ఇవ్వాలని సూచించింది. రాబోయే 35 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని వివరించింది. ఏపీఏ డీసీ పేర్కొన్న అంశాల మేరకు నివేదికలు వచ్చిన తరువాత అమరావతి, శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు పైన తదుపరి నిర్ణయాలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం,
10 మార్చి 2025



# రెచ్చిపోతున్న స్పిన్నర్లు..
## కివీస్‌ను కాచుకోగలమా..

టైటిల్ ఫైట్‌లో భారత స్పిన్నర్లు చెలరేగి బౌలింగ్ చేస్తున్నారు. న్యూజిలాండ్ బ్యాటర్లకు మిట్ట మధ్యాహ్నం చుక్కలు చూపిస్తున్నారు కుల్దీప్ అండ్ కో. అయితే ఇదే అంశం టీమిండియాకు నెగెటివ్‌గా మారే ప్రమాదం కూడా ఉంది. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..భారత్-న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్‌లో అనుకున్నదే జరుగుతోంది. దుబాయ్ పిచ్ ఊహించిన విధంగానే పూర్తిగా స్పిన్‌కు అనుకూలిస్తోంది. ఇప్పటిదాకా కివీస్ ఇన్నింగ్స్‌లో పడిన వికెట్లలో అన్నీ స్పిన్నర్లకే పడ్డాయి. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, వరుణ్ చక్రవర్తి-రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇన్నింగ్స్ ఆరంభంలో మహ్మద్ షమి-హార్దిక్ పాండ్యాను ప్రత్యర్థి బ్యాటర్లు రచిన్ రవీంద్ర-విల్ యంగ్ ఉతికి ఆరేశారు. దీంతో స్పిన్నర్లను దింపాడు రోహిత్. వాళ్లు బ్యాక్ టు



బ్యాక్ వికెట్లు తీస్తూ రచ్చ రచ్చ చేశారు. అయితే ఇదే అంశం ఇప్పుడు భారత్‌ను భయపెడుతోంది. దీని గురించి క్లారిటీగా తెలుసుకుందాం..మామూలోళ్లేం కాదు..దుబాయ్ పిచ్ రెండో ఇన్నింగ్స్‌లోనూ స్పిన్నర్లకు బాగా అనుకూలిస్తుంది. ఒకవేళ అదే జరిగి.. బంతి బాగా టర్న్ అయితే టీమిండియాకు కూడా ఇబ్బందులు తప్పవు. కివీస్ టీమ్‌లో కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌తో పాటు రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ రూపంలో క్వాలిటీ స్పిన్నర్లు ఉన్నారు. ముఖ్యంగా శాంట్నర్ చాలా ప్రమాదకారి. భారత్ మీద అతడికి అద్భుతమైన ట్రాక్ రికార్డు కూడా ఉంది. ముఖ్యంగా విరాట్ కోహ్లీని అతడు పలుమార్లు ఇబ్బందులు పెట్టాడు. రచిన్-ఫిలిప్స్ కూడా తరచూ బంతితో మెరుస్తున్నారు. వీళ్లను కాచుకొని ఛేజ్ చేయడం రోహిత్ సేనకు అంత ఈజీ కాదు. కాబట్టి ఒకవైపు వికెట్లను కాపాడుకుంటూనే మరోవైపు స్ట్రైక్ రొటేషన్, అడపాదడపా భారీ షాట్లు బాదుతూ పోవాలి. మరి.. ఛేదనలో భారత్ ఎలాంటి వ్యూహంతో బరిలోకి దిగుతుందో చూడాలి.

# తొలుత అదరగొట్టి.. తర్వాత తడబడుతున్న కివీస్ బ్యాటర్లు.. స్కోర్ అంచనా ఎంతంటే

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ భారత్, న్యూజిలాండ్ మధ్య దుబాయి వేదికగా జరుగుతోంది. కివీస్ జట్టుకు ఓపెనర్లు యంగ్, రచిన్ రవీంద్ర శుభారంభాన్ని అందించారు. పది ఓవర్లకే న్యూజిలాండ్ 69 పరుగులు చేసింది. మొదటి మూడు ఓవర్లలో పది పరుగులు చేసిన న్యూజిలాండ్, నాలగో ఓవర్‌లో 16 పరుగులు, ఐదో ఓవర్‌లో 11 పరుగులు చేసింది. ఎనిమిదో ఓవర్‌లో యంగ్ అవుట్ కావడంతో భారత బౌలర్లు కొంత ఊపిరి పీల్చుకున్నారు. మొదటి పది ఓవర్ల వరకు రచిన్ రవీంద్ర భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నాడు. మొదటి పవర ప్లేలో పది ఓవర్లకు ఒక వికెట నష్టానికి 69 పరుగులు చేసిన న్యూజిలాండ్ 11వ ఓవర్ తొలి బంతికే రచిన్ రవీంద్ర పెవిలియన్ చేరాడు. 13వ ఓవర్‌లో కేన్ విలయమ్‌సన్‌ను కుల్దీప్ పెవిలయన్ పంపాడు. దీంతో 15 ఓవర్ల తర్వాత న్యూజిలాండ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 250 నుంచి 260 పరుగులు చేయవచ్చని స్పోర్ట్స్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భారత బౌలర్లు సమర్థంగా బౌలింగ్ చేసి వెంటవెంటనే వికెట్లు తీస్తే మాత్రం కివీస్‌ను 200 పరుగులలోపు కట్టడిచేసే అవకాశం ఉంది.అన్ని విజయాలే..ఛాంఫియన్స్ ట్రోఫీలో ఇప్పటివరకు ఆడిన అన్నింటిలో భారత్ గెలుస్తూ వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్‌లో ఈజీగా గెలుస్తామనే నమ్మకాన్ని క్రికెట్ అభిమానులు వ్యక్తం చేస్తున్నప్పటకీ న్యూజిలాండ్ బ్యాటింగ్, బౌలింగ్ లైనఫ్ చూస్తే ఫైనల్స్‌లో గెలుపు అవత ఈజీ కాదనే సంకేతాలు వినిపిస్తున్నాయి. సౌతాఫ్రికాతో



జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో కేన్ విలియమ్‌సన్, రచిన్ రవీంద్ర సెంచరీలతో అదరగొట్టారు. దీంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగులు చేసింది. ఆ మ్యాచ్‌లో ఇద్దరు సెంచరీలు చేశారు. ప్రస్తుత ఫైనల్ మ్యాచ్‌లో రవీంద్ర అవుట్ కావడం భారత్‌కు ప్లస్‌గా చెప్పుకోవచ్చు. విలియమ్‌సన్ పెవిలియన్‌కు చేరడంతో న్యూజిలాండ్‌ను 250 పరుగులలోపు కట్టడి చేసే అవకాశం లేకపోలేదు.కుల్దీప్ అదుర్స్భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో అదరగొడుతున్నాడు. తాను వేసిన మొదటి ఓవర్ మొదటి బంతికే డేంజరస్ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్రను అవుట్ చేసిన కుల్దీప్, తాను వేసిన రెండో ఓవర్ రెండో బంతికి మరో డేంజరస్ బ్యాట్స్‌మెన విలియమ్‌సన్ పెవిలియన్ చేరడంతో భారత అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్‌లో సెంచరీలు చేసిన న్యూజిలాండ్ బ్యాటర్లు రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్‌సన్ అవుట్ కావడంతో భారత్ కొంత ఊపిరిపీల్చుకున్నట్లైంది. మరో రెండు వికెట్లు త్వరగా పడితే మాత్రం న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేయొచ్చు.

# పెట్టుబడి పదివేలు.. రాబడి రూ.50వేలు.. మహిళలు ఇంటి చేయగలిగే బెస్ట్ బిజినెస్ ఐడియా..




ఈ రోజుల్లో ఇంట్లో నుంచే పని చేసి ఆదాయం సంపాదించాలని అనుకునే మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే, ఏ పని చేయాలి? ఎక్కడి నుంచి ప్రారంభించాలి? ఎంత పెట్టుబడి అవసరం? అనే సందేహాలు చాలా మందికి ఉంటాయి. అయితే, తక్కువ పెట్టుబడితోనే ఇంట్లో నుంచి సులభంగా ప్రారంభించగల వ్యాపారాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు చెప్పబోయే రెండు బిజినెస్ ఐడియాలు మహిళలు ఎక్కడైనా, ఇంట్లో నుంచే సులభంగా ప్రారంభించవచ్చు.బ్యూటీ-పార్లర్బ్యూటీ పార్లర్ సేవలకు ఎప్పుడూ మంచి డిమాండ్ ఉంటుంది. మహిళలు అందంగా ఉండడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. మేకప్, ఫేషియల్, హెయిర్ కటింగ్, మెహందీ డిజైన్, పెడిక్యూర్, మేనిక్యూర్ వంటి సేవలను అందించడానికి ఇంట్లోనే చిన్న స్థాయిలో పార్లర్ ప్రారంభించవచ్చు. ప్రాథమికంగా బ్యూటీ థెరపీ మీద ఓ చిన్న కోర్సు చేస్తే ఇంకా నైపుణ్యం పెరుగుతుంది. ప్రారంభ దశలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగు వారితో ట్రై చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. నెమ్మదిగా మంచి నైపుణ్యం సంపాదించుకొని, కస్టమర్లను పెంచుకుంటూ వెళ్లాలి. మీ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటివాటిని ఉపయోగించుకోవచ్చు. ఈ బిజినెస్ ప్రారంభించడానికి చాలా తక్కువ పెట్టుబడితో సరిపోతుంది. ప్రాథమికంగా రూ.10,000 నుంచి రూ.20,000 పెట్టుబడి ఉంటే చాలనే చెప్పవచ్చు. మంచి ప్రమోషన్ చేస్తూ కస్టమర్ల నమ్మకాన్ని పొందితే.. నెలకు కనీసం 30,000 నుంచి 1 లక్ష రూపాయల వరకూ సంపాదించగలరు.

జ్యూవెలరీ-బిజినెస్ఇప్పుడు హ్యాండ్‌మేడ్ జ్యూవెలరీకి విపరీతమైన డిమాండ్ ఉంది. ముఖ్యంగా యువత, మహిళలు యూనిక్ డిజైన్లు కలిగిన చెవిపోగులు, గాజులు, నెక్‌లెస్‌లను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ బిజినెస్ మొదలు పెట్టడానికి పెద్ద స్కిల్స్ అవసరం లేదు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిలో వీటిని తయారు చేసే పద్ధతులు నేర్చుకోవచ్చు. మొదట తక్కువ పెట్టుబడితో మెటీరియల్స్ కొనుగోలు చేసి చిన్నగా ప్రారంభించాలి. కొద్దిగా ప్రాక్టీస్ చేసి మంచి డిజైన్లు సృష్టిస్తే, వాటిని ఇంట్లో నుంచే అమ్ముకోవచ్చు. మీరు వాట్సాప్ బిజినెస్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియా ద్వారా కస్టమర్లను సంప్రదించవచ్చు. అంతే కాకుండా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంలలో కూడా మీ ఉత్పత్తులను లిస్టింగ్ చేయవచ్చు. ఈ వ్యాపారం కోసం కేవలం రూ.5000 నుంచి రూ.10000 పెట్టుబడితో మొదలుపెట్టొచ్చని చెప్పవచ్చు. ఒకసారి మంచి కస్టమర్ బేస్ ఏర్పడిన తర్వాత నెలకు రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.


# అప్పు చేయకపోయినా క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా

అప్పు చేసి తిరిగి చెల్లించకపోతే క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుందన్న విషయం తెలిసిందే. కానీ, ఇంతవరకు రుణం తీసుకోకపోయినా మీ క్రెడిట్ స్కోర్...అప్పు చేయకపోయినా క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా? అప్పు చేసి తిరిగి చెల్లించకపోతే క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుందన్న విషయం తెలిసిందే. కానీ, ఇంతవరకు రుణం తీసుకోకపోయినా మీ క్రెడిట్ స్కోర్ చాలా తక్కువగా ఉందా..? అందుకు కారణాలేంటో తెలుసుకుందాం..క్రెడిట్ హిస్టరీ లేకపోవడంఇప్పటివరకు మీరు రుణం తీసుకోలేదు, క్రెడిట్ కార్డు కూడా వాడటం లేదనుకోండి.. క్రెడిట్ బ్యూరోల వద్ద మీ డేటా ఉండకపోవడం వల్ల స్కోర్ తక్కువగా ఉండే అవకాశం ఉంది. సాధారణంగా యువతీ యువకులు, విద్యార్థులు, సదా నగదు లేదా డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేపట్టే వారి స్కోర్ తక్కువగా ఉంటుంది.క్రియారహిత క్రెడిట్ కార్డుమీరు క్రెడిట్ కార్డు తీసుకున్నారు. కానీ దాన్ని వినియోగించకపోతే మీ రుణ నిర్వహణ తీరుపై క్రెడిట్ బ్యూరోలకు సమాచారం ఉండదు. కాబట్టి, క్రియారహిత క్రెడిట్ కార్డు కారణంగా మీ స్కోర్ తగ్గకపోయినప్పటికీ పెరగడం మాత్రం జరగదు.రుణ తిరస్కరణమీరు గతంలో క్రెడిట్ కార్డు లేదా వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ఆ దరఖాస్తు తిరస్కరణకు గురైన పక్షంలోనూ క్రెడిట్ స్కోర్ తగ్గుతుంది. అయినప్పటికీ, అది తాత్కాలికమే.తక్కువ క్రెడిట్




హిస్టరీక్రెడిట్ స్కోర్ అల్గోరిథమ్స్ సుధీర్ఘ క్రెడిట్ హిస్టరీ కలిగిన వారికి ప్రాధాన్యమిస్తాయి. మీరు ఈ మధ్య కాలంలోనే క్రెడిట్ కార్డు లేదా ఏదైనా రుణ సాధనాన్ని తీసుకున్నారనుకోండి.. తొలుత మీ స్కోర్ తక్కువగానే ఉంటుంది. ఆపై మీ రుణ నిర్వహణ తీరును బట్టి స్కోర్ పెరగడం లేదా తగ్గడం జరుగుతుంది.క్రెడిట్ నివేదికలో తప్పులుఇతర వ్యక్తుల వ్యక్తిగత రుణం లేదా ఆలస్య చెల్లింపుల వివరాలు పొరపాటున మీ క్రెడిట్ రిపోర్టులో చేర్చిన పక్షంలోనూ స్కోర్ తగ్గే ప్రమాదం ఉంది.క్రెడిట్ మిక్స్ లేకపోవడంసాధారణంగా ఒకే రుణ సాధనం కలిగిన వారి స్కోర్ తక్కువగానే ఉంటుంది. క్రెడిట్ కార్డు, వ్యక్తిగత రుణం.. ఇలా భిన్న రుణ సాధనాలను ఉపయోగించుకోవడంతో పాటు వాటి నిర్వహణ తీరు బాగుంటే భవిష్యత్‌లో స్కోర్ పెరిగేందుకు అవకాశం ఉంటుంది.క్రెడిట్ కార్డు పరిమితిలో 30 శాతానికి
మించి వినియోగంమీకు క్రెడిట్ కార్డు ఉంటే, తరచుగా దాని పరిమితిలో 30 శాతానికి మించి తగ్గుతుంది.

# ఫైనల్ మ్యాచ్‌లో చాహల్ సందడి..
## అతడితో ఉన్న బ్యూటీ ఎవరంటే..



దుబాయ్ వేదికగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్‌లో సాధారణ అభిమానులతో పాటు పెద్ద ఎత్తున సెలెబ్రిటీలు కూడా హాజరయ్యారు. అందులో సినీ, వ్యాపార ప్రముఖులు ఉన్నారు. ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కూడా అటెండ్ అయ్యాడు. కివీస్ ఇన్నింగ్స్ సమయంలో వికెట్లు పడిన ప్రతిసారి అతడు నవ్వుతూ, ఎంజాయ్ చేస్తూ కనిపించాడు. భారత ఆటగాళ్లను అతడు ఎంకరేజ్ చేశాడు. అయితే అతడి పక్కన ఓ మిస్టరీ గర్ల్ కూడా సందడి చేసింది. దీంతో ఎవరామె.. అని అంతా ఆలోచించసాగారు. మరి.. ఆ బ్యూటీ ఎవరో ఇప్పుడు చూద్దాం..పుకార్లకు ఊతం..చాహల్ పక్కన కూర్చొని అతడితో సన్నిహితంగా కనిపించిన బ్యూటీ మరెవరో కాదు.. ప్రముఖ ఆర్జే మహ్వాష్ అని తెలుస్తోంది. స్టార్ స్పిన్నర్‌తో ఆమె డేటింగ్ చేస్తోందని ఈ మధ్య బాగా పుకార్లు వచ్చాయి. వీళ్లిద్దరూ రెస్టారెంట్‌లో సందడి చేసిన పలు ఫొటోలు దీనికి మరింత ఊతమిచ్చాయి. ఇప్పుడు ఇద్దరూ కలసి చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో హల్‌చల్ చేయడం, సన్నిహితంగా కనిపించడంతో ఆ వార్తలు నిజమేనన అనుమానాలు మరింత బలపడే అవకాశం ఉంది.

కాగా, చాహల్-ధనశ్రీ జంటకు విడాకులు కన్ఫర్మ్ అయ్యాయని.. బాంద్రా కోర్టు వీళ్లకు డివోర్స్ మంజూరు చేసిందని వినిపిస్తోంది. విడాకుల వార్తల వేళ మరో బ్యూటీతో చాహల్ సందడి చేయడం చర్చనీయాంశంగా మారింది.

# కివీస్‌కు చుక్కలు చూపిస్తున్న కుల్దీప్..
## బాల్‌ను బొంగరంలా తిప్పుతూ..



చాంపియన్స్ ట్రోఫీ-2025లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్. గ్రూప్ దశ మ్యాచులతో పాటు సెమీఫైనల్‌లోనూ అతడు అంత ఎఫెక్టివ్‌గా బౌలింగ్ చేయలేదు. మొత్తం బౌలర్లలో అతడే కాస్త ఎక్కువగా పరుగులు సమర్పించుకున్నాడు. అంతగా వికెట్లు కూడా తీయలేదు. దీంతో ఫైనల్ మ్యాచ్‌లో మెన్ ఇన్ బ్లూకు అతడు బిగ్ మైనస్ అవుతాడని అంతా భావించారు. కానీ దీన్ని తారుమారు చేశాడు కుల్దీప్. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టైటిల్ ఫైట్‌లో అతడు చెలరేగి బౌలింగ్ చేస్తున్నాడు.

గూగ్లీతో గుక్క తిప్పుకోకుండా..దుబాయ్ వేదికగా జరుగుతున్న భారత్-కివీస్ పోరులో కుల్దీద్ యాదవ్ రెచ్చిపోయి బౌలింగ్ చేస్తున్నాడు. ఫోర్లు, సిక్సులతో హొరెత్తించిన రచిన్ రవీంద్ర (37)ను క్లీన్‌బౌల్డ్ చేసిన చైనామన్ బౌలర్.. ఆ తర్వాత డేంజరస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ (11)కు పెవిలియన్ దారి చూపించాడు. 11వ ఓవర్‌లో బౌలింగ్‌కు దిగిన స్టార్ స్పిన్నర్ వేసిన తొలి బంతికే వికెట్ పడగొట్టాడు. అద్భుతమైన గూగ్లీతో రచిన్‌ను బోల్తా కొట్టించాడు. అనంతరం కేన్ మామను ఔట్ చేసి భారత శిబిరంలో సంతోషాన్ని డబుల్ చేశాడు. ప్రస్తుతం 17.3 ఓవర్లలో కివీస్ 3 వికెట్లకు 93 పరుగులతో ఉంది. డారిల్ మిచెల్ (15 నాటౌట్)తో పాటు టామ్ లాథమ్ (7 నాటౌట్) క్రీజులో ఉన్నారు. కుల్దీప్‌కు తోడుగా ఇతర స్పిన్నర్లు, పేసర్లు ఇలాగే అద్భుతంగా బౌలింగ్ చేస్తే ప్రత్యర్థి జట్టు 200 పరుగుల్లోపే చాప చుట్టేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మరి.. కుల్దీప్ మ్యాజిక్ ఏ రేంజ్ వరకు కంటిన్యూ అవుతుందో చూడాలి.

# టాస్ ఓడినా భారత్‌కు అదిరిపోయే న్యూస్.. అసలైనోడే ఆడట్లేదు



చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆఖరాట మొదలైపోయింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని డిసైడ్ అయింది. వన్డే క్రికెట్‌లో వరుసగా 15వ సారి టాస్ ఓడిపోయింది టీమిండియా. సారథి రోహిత్ టాస్ కోల్పోవడం ఇది 12వ సారి కావడం గమనార్హం. టాస్ మళ్లీ హ్యాండ్ ఇవ్వడంతో అభిమానులు నిరాశలో కూరుకు పోయారు. అయితే ఒక విషయం మాత్రం మనకు కలిసొచ్చింది. అదే ప్లేయింగ్ ఎలెవన్. న్యూజిలాండ్ తుదిజట్టులో అనూహ్యంగా ఓ మ్యాన్ విన్నర్‌ను తీసుకోలేదు. అతడు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..కీలక మ్యాచ్‌కు దూరంకివీస్ స్టార్ పేసర్ మ్యాట్ హెన్రీని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోలేదు. అతడు మొత్తం చాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్నాడు. గాయం కారణంగా హెన్రీని ఆడిం చడం లేదని తెలుస్తోంది. అతడి స్థానంలో మరో స్పీడ్‌స్టర్ నాథన్ స్మిత్‌ను రీప్లేస్ చేస్తున్నట్లు కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ తెలిపాడు. గ్రూప్ దశలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హెన్రీ చెల రేగి బౌలింగ్ చేశాడు. ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. క్వాలిటీ పేస్‌తో బౌలింగ్ చేస్తూ శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా సహా రవీంద్ర జడేజా, మహ్మద్ షమీని అతడు పెవి లియ న్‌కు పంపించాడు. అలాంటి డేంజర్ బౌలర్ లేకపోవడం భారత్‌కు ప్లస్ పాయింటే. ఇది కివీస్‌కు బిగ్ షాక్ అనే చెప్పాలి. మరి.. హెన్రీ స్థానంలో వచ్చిన నాథన్ స్మిత్ ఎంతమేరకు రాణిస్తాడో చూడాలి.

# ఫైనల్ మ్యాచ్.. ప్లేయింగ్ 11తో ట్విస్ట్ ఇచ్చిన రోహిత్




చాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్ మ్యాచ్‌లో భలే ట్విస్ట్ ఇచ్చాడు భారత సారథి రోహిత్ శర్మ. ఊహించని విధంగా సేమ్ టీమ్ కాంబినేషన్‌ను ఎంచుకున్నాడు. టాస్ కోసం గ్రౌండ్‌లోకి వచ్చిన హిట్‌మ్యాన్.. కివీస్‌తో ఫైనల్‌లో ఏయే ప్లేయర్లను బరిలోకి దింపుతున్నాడో ప్రకటించాడు. సెమీఫైనల్ ఆడిన జట్టునే కంటిన్యూ చేస్తున్నట్లు ప్రకటించాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎలాంటి మార్పులు చేయడం లేదని.. విన్నింగ్ టీమ్‌నే కంటిన్యూ చేస్తున్నానని వెల్లడించాడు.భారత జట్టురోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమి.

# ఒకప్పటి లవర్స్.. ఆత్మీయ ఆలింగనం



ఈవెంట్స్‌లో పాల్గొంటే మాత్రం దూరం పాటిస్తూనే ఉన్నారు.

ఐఫా అవార్డు వేడుకలో ఆసక్తికర అంశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులు షాహిద్ కపూర్ కరీనాకపూర్ పక్కపక్కనే ఉండి మాట్లాడుకోవడమే కాకుండా.. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు,వీడియోలు వైరల్ అవుతున్నాయి. సుమారు 18 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి కనిపించడం బీటౌన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. 2007లో విడుదలైన 'జబ్ వి మెట్'తో క్యూట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు షాహిద్, కరీనా. ఈ సినిమా కంటే ముందు వీరిద్దరూ 'చుప్ చుప్ కే', 'ఫిదా', '36 చైనా టౌన్' వంటి ప్రాజెక్టుల్లో కలిసి పని చేశారు. దీంతో వీరిద్దరూ కొంతకాలం పాటు ప్రేమలో ఉన్నారు. 2007లో విడిపోయారు. ఆ తర్వాత కలిసి నటించినా, ఏదైనా తాజాగా జరిగిన ఐఫా కార్యక్రమంలో వీరిద్దరూ పక్కపక్కనే నిల్చొని కనిపించారు. తొలుత కొన్ని క్షణాల పాటు మాట్లాడుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ఫైనల్‌గా సరదాగా మాట్లాడుకున్నారు. నవ్వుకుంటూ ఫొటోలు దిగారు. హగ్ చేసుకున్నారు. ఈ రీయూనియన్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. "ఆదిత్య, గీత్‌లను(జబ్ వి మెట్‌లో వీరి పాత్రలు) ఇలా చూడటం సంతోషంగా ఉంది" అని కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై షాహిద్ కపూర్ మాట్లాడారు. "ఇది మాకు ఏమాత్రం స్పెషల్ కాదు. చాలా కార్యక్రమాల్లో మేమిద్దరం కలుస్తూనే ఉంటాం. మాకు సాధారణ విషయమే. మా మీట్ ప్రేక్షకులను ఆకర్షిస్తే మంచిదే" అని అన్నారు.

# కోరిన మార్పు వచ్చింది.. ఇంకా రావాలి



జైపూర్‌లో జరిగిన ఐఫా ఉత్సవంలో బాలీవుడ్ తారలు సందడి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నటి మాధురీ దీక్షిత్ మాట్లాడారు. "చిత్రసీమలోని మహిళలు ప్రతిసారీ తమని తాము నిరూపించుకోవాల్సి వస్తోంది. హీరోల్లాగే మేమూ ప్రేక్షకులను ఆకర్షించగలం. అందరం సమానమే. పారితోషికం విషయంలో కూడా వ్యత్యాసం అలాగే కొనసాగుతుంది. నా కెరీర్‌లో ఎన్నో గొప్ప బలమైన పాత్రలు చేయగలిగాను. 'బేటా', 'దిల్', 'రాజా', 'దిల్ తో పాగల్ హై'.. ఇలా చాలా ఉన్నాయి. నిజంగా నేను ఎంతో ఆస్వాదిస్తూ చేసిన ఒకే ఒక్క చిత్రం 'మృత్యుదండ్'. మాధురీ కమర్షియల్ చిత్రాలే బాగా చేయగలదు అనుకొనేవారు. అలాంటి సమయంలో నాకు ఈ చిత్రంలో అవకాశం వచ్చింది. మహిళా సాధికారతను గొప్పగా చూపించిన పాత్రను ఇందులో నేను పోషించాను. ఓ మహిళ తలెత్తుకొని నిలిచి తనేంటో చెప్పిన చిత్రం. ఒకప్పుడు హెయిర్ డ్రెస్సింగ్ లాంటి ఒకటో రెండో విభాగాల్లో మాత్రమే స్త్రీలు కనిపించేవారు. నెమ్మదిగా అది మారుతూ వచ్చింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ప్రతి విభాగంలో ఉన్నారు. నిజంగా ఇది చాలా పెద్ద మార్పు" అని అన్నారు.ఆస్కార్ అవార్డ్ గ్రహీత గునీత్ మోంగా మాట్లాడుతూ "పారితోషికం విషయంలో హీరోహీరోయిన్ల మధ్య చాలా వ్యత్యాసం ఉంది. ఈ విషయంలో నటులు స్పందించాల్సిన అవసరం ఉంది. నాయికా ప్రాధాన్య చిత్రం 'స్త్రీ 2' భారీగా వసూళ్లు తీసుకొచ్చింది. ఇలాంటి అద్భుతాలు ఎన్నో చేయగల సత్తా మహిళల్లో ఉంది. దాని కోసం అవకాశాలు మనమే సృష్టించుకోవాలి. గణాంకాలు చూస్తుంటే కాస్త బాధగానే ఉంది. దర్శకుల్లో మహిళలు మూడు శాతం కంటే తక్కువే ఉన్నారు. నటుల్లో 9 శాతం కంటే తక్కువే ఉన్నారు. కానీ ఈ పరిస్థితి మారాలి" అన్నారు. ఇదే అందరూ కోరుకునేది: మధుబాల"ఏది చెబితే అది చేయాల్సిన పరిస్థితి ఒకప్పుడు నాయికలకు ఉండేది. కానీ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు కదా. ఇప్పుడు మారాయి. నేటితరం పక్కా ప్రణాళికతో సినిమాల్లోకి వస్తున్నారు. అందరూ సమానమే అనే ఆలోచనతోనే పనిచేస్తున్నారు.

# ఆ యాడ్ కారణంగా తిప్పల్లో పడ్డ బాలీవుడ్ స్టార్ హీరోలు..



చిత్ర పరిశ్రమలోని నటీనటులు పలు యాడ్స్ లో కనిపిస్తూ ఉంటారు. అటు సినిమాలు చేస్తూనే తమ బ్రాండ్ వాల్యూతో పలు ఉత్పత్తులను సైతం ప్రచారం చేస్తూ ఉంటారు. ఈ లిస్ట్ లో టాలీవుడ్ నుంచి మహేష్ బాబు ముందు ఉంటే ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులు యాడ్ లలో కనిపిస్తున్నారు. ఇక అలానే బాలీవుడ్ లో సైతం బిగ్ బీ అమితాబ్ బచ్చన్ నుంచి యంగ్ హీరో టైగర్ ష్రాఫ్ వరకు పలు అడ్వర్టైజ్మెంట్ లలో సందడి చేస్తూనే ఉంటారు.హిందీ చిత్ర పరిశ్రమలో ఎక్కువగా యాడ్ లలో కనిపించే వారిలో అమితాబ్ తర్వాత షారుఖ్ ఖాన్, అజయ్ దేవ్ గన్ లతో పాటు పలువురు యంగ్ హీరోలు ఉన్నారు. కొంత మంది హీరోలు ఆరోగ్యానికి హానికరమైనటువంటి వాటి యాడ్స్‌కి దూరంగా ఉంటారు. అయితే ఇప్పుడు బాలీవుడ్ స్టార్లు షారుఖ్ ఖాన్, అజయ్ దేవగన్, టైగర్ ఓ యాడ్ కారణంగా చిక్కుల్లో పడ్డారు. అందుకు కారణం వారు ప్రమోట్ చేసిన పాన్ మసాలా యాడ్ అని తెలుస్తోంది. ఈ క్రమంలోనే వారికి జైపూర్‌లోని వినియోగదారుల కమిషన్ నోటీసులు జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఆ యాడ్ లో.. ఆరోగ్యానికి హానికరమైన గుట్కా ఉత్పత్తిని హీరోలు ప్రమోట్ చేస్తున్నారని జైపూర్‌కు చెందిన న్యాయవాది యోగేంద్ర సింగ్ బడియాల్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా ప్రకటన ఉందని పేర్కొన్నారు. అంతే కాకుండా ఆ యాడ్ లో 'దానె దానె మే కెసర్ కా దమ్' అనే ట్యాగ్‌లైన్ వాడారని గుర్తు చేశారు. కానీ వారు చెప్పినట్లు ఆ ఉత్పత్తిలో అసలు కేశర్ కలిపి లేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కోర్టు హీరోలతో పాటు విమల్ పాన్ మసాలా తయారు చేసే ఇండస్ట్రీస్ చైర్మన్ విమల్ కుమార్ అగర్వాల్‌కు కూడా నోటీసులు జారీ చేసింది.మార్చి 19న కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. లేకపోతే వారు లేకుండానే విచారణ జరుగుతుందని, నోటీసులు అందుకున్న 30 రోజుల్లోగా స్పందించాలని నటులు, కంపెనీకి ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చూసి సామాన్య ప్రజలు పాన్ మసాలాను విపరీతంగా తింటున్నారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని.. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణం అవుతుందని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలతో జేబీ ఇండస్ట్రీస్ కోట్లాది రూపాయలు సంపాదిస్తోందంటూ యోగేంద్ర సింగ్ ఫైర్ అయ్యారు.మార్కెట్లో కుంకుమ పువ్వు ధర కిలోకు రూ.4 లక్షలు, పాన్ మసాలా ధర కేవలం రూ.5 మాత్రమేనని.. అలాంటిది పాన్ మసాలాలో కుంకుమ పువ్వును ఎలా కలుపుతారంటూ ప్రశ్నించారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసి, సాధారణ ప్రజలను మోసం చేసినందుకు ఉత్పత్తి సంస్థ, ప్రకటనల్లో పాల్గొన్న నటులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు డిమాండ్ చేశారు. ఈ ప్రొడక్ట్‌ను ఉత్పత్తి చేస్తున్న సంస్థకు భారీ జరిమానా విధించాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని నిషేధించాలన్నారు.

# మహేష్ బాబు-రాజమౌళి సినిమాలోని సీన్ లీక్..మోకాళ్లపై అలా నిల్చొని



దర్శక ధీరుడు రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో తన కొత్త సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం యావత్తు భారతదేశం మొత్తం కూడా ఎంతో అతృతుగా ఎదురు చూస్తోంది. సినిమా తర్వాత రాజమౌళి దర్శకత్వం వహించే సినిమా ఇదే. ఇప్పటి వరకు ప్యాన్ ఇండియా రేంజ్‌లో హిట్లు కొట్టిన రాజమౌళి మహేష్ బాబుతో చేయబోయే సినిమాతో పాన్ వరల్డ్‌పై గురి పెట్టారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ నేపథ్యంలో ఉంటుందని కథ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఇప్పటికే పలు ఇంటర్వ్యూల్లో చెప్పడం జరిగింది.మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సైతం ఈ సినిమాకు సంబంధించి రీ రికార్డింగ్ పనులు మొదలుపెట్టారని విజయేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాలోని ఓ సీన్ లీక్ అయింది. బెంగళూరు అడవుల్లో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలోని ఓ సన్నివేశాన్ని ఫోన్‌లో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## లక్కీ ఛాన్స్ కొట్టేసిన పవన్ కళ్యాణ్ హీరోయిన్ 'నిధి అగర్వాల్'..



అక్కినేని నాగ చైతన్య సరసన "సవ్యసాచి" సినిమాలో నటించి టాలీవుడ్ కి పరిచయం అయింది 'నిధి అగర్వాల్ '. ఆ తర్వాత అఖిల్ హీరోగా వచ్చిన మిస్టర్ మజ్నులో కూడా నటించింది నిధి. డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన "ఇస్మార్ట్ శంకర్" చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో అమ్మడి దశ మారిపోయింది. పలు వరుస సినిమాల్లో నటించిన ఈ భామ ప్రస్తుతం ఈమె పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. తమిళ్‌లో ఈమెకు అదిరిపోయే క్రేజ్ ఉంది. సోషల్ మీడియా లోనూ యాక్టివ్ గా ఉండే ఈ భామ తన భారీ అందాలను ఆరబోస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.అయితే మొదట్లో ఈ సినిమాకు క్రిష్ దర్శకత్వం వహించగా పలు కారణాలతో ఆయన చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం ఈ మూవీకి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. పాలిటిక్స్ కారణంగా పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. మార్చి 28న ఈ సినిమా పార్ట్ 1 ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న రాజా సాబ్ సినిమాలో కూడా నటిస్తోంది. అయితే ఈ భామకు ఇప్పుడు మరో లక్కీ ఛాన్స్ దక్కినట్టు సమాచారం."నిజమైన ప్రేమ అయితే నా జీవితంలోకి మళ్లీ వస్తావ్.. రష్మి ఎమోషనల్ పోస్ట్"తొలిప్రేమ సినిమాతో డైరెక్టర్ గా పరిచయం అయిన వెంకీ అట్లూరి ప్రస్తుతం ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్నారు. రంగ్ దే సినిమా తర్వాత రూట్ మార్చిన వెంకీ.. సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా హిట్స్ అందుకున్నాడు. ప్రస్తుతం ఆయన సూర్యతో మూవీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైనమెంట్స్ నిర్మించబోతున్నట్లు సమాచారం.

## అనసూయ చీర కడితే ఆ కిక్కే వేరబ్బా..!



యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ తర్వాత యాంకర్‌గా అవతారం ఎత్తింది. ముఖ్యంగా జబర్దస్త్ షో ద్వారా ఫుల్ పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ ..తద్వారా పలు సినిమాల్లో కూడా ఛాన్స్‌లు కొట్టేసింది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా అనసూయ నటనకు మంచి గుర్తింపు లభించింది.అందం, నటనతో అనసూయ చాలామంది అభిమానులను సంపాదించుకుంది. సోషల్ మీడియాలో చెక్కు చెదరని అభిమాన గణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హాట్ బ్యూటీ 40 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. ఫిజిక్ మెయిన్‌టైన్ చేసే విషయంలో ఆమె చూపించే శ్రద్ధకు ఎవరైనా ఫిదా అవాల్సిందే. చీరకట్టిన, మోడ్రన్ డ్రెస్ వేసిన తన చూపులతోనే గుచ్చేసే అనసూయ.. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసి కుర్రాళ్ళ మతి పోగొట్టింది. అనసూయ తన లేటెస్ట్ ఫొటోలోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.చీరలో ముగ్ధ మనోహరంగా సిద్ధమై కనిపించింది. నవ్వులు చిందిస్తూ అభిమానులకు వినోదం పంచింది. నిండైన చీరలో అనసూయ అభిమానుల మనసులు దోచేసింది.చీర కట్టులో వయ్యారాలన్నీ ఒలకబోస్తూ అనసూయ కుర్రాళ్లకు కను విందు చేసింది. చీరలో కూడా అనసూయ తనదైన శైలిలో అందాలు ఆరబోసింది.

## మలయాళ దర్శకుడితో.. శివ కార్తికేయన్



ఇటీవల కాలంలో ఓ భాషలో సినిమా హిట్ అయితే ఆయా దర్శకులతో సినిమా చేసేందుకు ఆరాట పడుతున్నారు హీరోలు. భాషతో సంబంధం లేకుండా సినిమా చేయడానికి ముందుకొస్తున్నారు. తెలుగు హీరో– తమిళ దర్శకుడు, తమిళ హీరో – మలయాళ దర్శకుడు ఇలా కాంబినేషన్స్ సెట్ అవుతున్నాయి. తాజాగా ఇలాంటి ఒక కాంబినేషన్ సెట్ అయిందని తెలుస్తోంది. 'అమరన్' విజయంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు శివ కార్తికేయన్. దీంతో ప్రస్తుతం ఆయనతో సినిమాలు చేసేందుకు పరభాషా దర్శకులు కథలు సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలోనే ఇప్పుడాయన మలయాళ దర్శకుడు చెప్పిన కథకు పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. '2018' విజయంతో ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్. తాజా సమాచారం ప్రకారం అయన దర్శకత్వంలోనే శివ కార్తికేయన్‌తో ఓ చిత్రం చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని.. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని నిర్మించే అవకాశముందని కోలీవుడ్ లో వార్తలు వస్తున్నాయి.

## రెండు సినిమాల్లోనూ డ్యూయెల్ రోల్..



తమిళ స్టార్ సూర్య చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలున్నాయి. రెట్రో సూర్య 45 వాడివాసల్ చిత్రాలతో ఆయన బిజీగా ఉన్నారు. వీటిలో సూర్య వరుసగా ద్విపాత్రాభినయం చేయనున్నారని టాక్ నడుస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. త్రిష కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ పాన్ ఇండియా చిత్రంలో సూర్య న్యాయవాదిగా, అయనార్‌గా రెండు పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం అయనార్ పాత్రకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు కోలీవుడ్ మీడియా చెబుతోంది. ఇది ఆధ్యాత్మిక అంశాలతో నిండిన యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇక ఈ సినిమా తర్వాత సూర్య చేయనున్న 'వాడివాసల్'లోనూ.. ఆయన తండ్రీ–కొడుకుగా ద్విపాత్రాభినయంతో అలరించనున్నట్లు తెలుస్తోంది. దీనికి వెట్రిమారన్ దర్శకుడిగా వ్యవహరించనున్నారు. గతేడాది కంగువా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు .

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656